బృందా గానవిద్యాలయం
40, [illegible] స్ట్రీట్, క్రిష్ణాపేట్-మద్రాసు
(సెంట్రల్ స్టేషన్ సమీపం)
నాట్యము, వాద్యములు, భరతనాట్యముల తరగతులు ప్రతిరోజు ఉదయం 7 మొదలు 10 గంటల వరకు క్రమబద్ధముగా జరుగుచున్నవి. విజయదశమి నాడు క్రొత్త విద్యార్థులు వచ్చి చేరవచ్చును. రుసుములు సరళము. పి. బాలకృష్ణన్,
ప్రిన్సిపాల్.

ఆంధ్రపత్రిక.

316364



The Andhra Patrika, Madras. Regd. No. 1118. Vol 32. MONDAY. 15th October. 1945. No. 163. వెల ఒకఅణా. Founder : K. Nageswara Rao.

డచ్‌వారిమీద జావా యుద్ధ ప్రకటన

గెరిల్లా పద్ధతుల ననుసరింప నిర్ణయం

సురబయాలోని జపాన్‌వారి నిర్బంధం

అబుల్‌కలాం ఆజాదు సామర్థ్య విశేష వివర్ణ

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, అక్టోబరు 10: యునైటెడ్ పబ్లికేషన్సు ఆఫ్ ఇండియావారు అబుల్ కలాం ఆజాదుగారి సామర్థ్యవిశేషములను వివరిస్తూ వ్రాయబడిన ఒక చిన్న గ్రంథమును ప్రకటించారు. అందులో ఆయనగురించి యీ క్రింది విషయాలు వ్రాయబడెను.

ఆజాదుగారు ఉర్దూభాషలో అసాధారణమైన వాగ్ధాటితో ఉపన్యసిస్తారు. ఉర్దూలో అంత అనర్గళంగా మనోహరంగా ఉపన్యసించేవారు లేరు. వేదాంతవిషయములగూర్చి వారు వ్రాసిన గ్రంథాలు చాలా ఎక్కువ ప్రచారంలో ఉన్నాయి. కొరానుకు వారు రచించిన వ్యాఖ్యానం రెండు సంపుటములుగా ప్రకటింపబడినది. అది చాలా ప్రమాణాధారమైనది. అయన గాంధీజీ మిత్రపక్షంలోనివాడేగాని గాంధీజీ శిష్యుడుకాడు. గత 25సం॥ నుంచి ఆయన రాజకీయ వ్యవహారాలతో సంబంధం కల్పించుకొన్నారు. కాని, ఆయనకు పెద్ద రాజకీయనాయకుడు కావలెననే అభిలాష లేదు. ఆయన తలవని తలంపుగా యీ రాజకీయవ్యవహారములలో దిగవలసివచ్చెను. ఆయన పాత కాలపు వాళ్లకు క్రొత్తకాలపు వాళ్లకు మధ్య అనుసంధాయకుడుగా నున్నాడు.

కాశేశ్వరరావుగారు

బెజవాడ, అక్టోబరు 13: కిందటి సంవత్సరము జయిలులో మరణించిన దండు నారాయణ రాజుగారి స్థానములో అయ్యదేవర కాశేశ్వరరావుగారిని అఖిలభారత కాంగ్రెసు సంఘానికి సభ్యులుగా నిర్ణయించినారు.

శత్రువులకు ఆహారపదార్థాలను విక్రయించరాదు

బటేవియా, అక్టోబరు 13: జావాలో ఉన్న డచ్, యురేషియన్, ఆంబోనీస్ వారిని శత్రువులుగా పరిగణించవలసినదని తెలియజేస్తూ ఇండోనీషియా ప్రజాసేన యొక్క కార్యాలయము నేడొక 'యుద్ధ ప్రకటన' (ప్రొక్లమేషన్ ఆఫ్ వార్) కావించినది; గెరిల్లాయుద్ధము ప్రారంభింపవలసినదని ఇండోనీషియా ప్రజలు ఆజ్ఞాపింపబడిరి. ఆ ప్రకటనలో ఇలా ఉన్నది: "సూర్యాస్తమయ సమయాన ఇండోనీషియా ప్రజలైన మనము వచ్చి వారితో యుద్ధం ప్రారంభిస్తాము. ఇండోనీషియా ప్రజలు మన శత్రువులైన డచ్, యురేషియన్ ఆంబోనీస్‌వారితో యుద్ధమునకు దిగవలసినది ఈప్రకటన ద్వారా మేము ఆజ్ఞాపించుచున్నాము. అన్నిరకాల తుపాకులు, విషంపూసిన అమ్ములు అస్త్రాలు, నిప్పు, పాములు మొదలైన అడివిజంతువులు వీటినన్నింటిని యుద్ధ యుధాలుగా వినియోగించవలెను. గెరిల్లా యుద్ధానికి ఆర్థికయుద్ధం తోడుకావలెను. శత్రువు కాహారం అమ్మరాదు అంగళ్ల వద్దర పహారాఉంచాలి. శత్రువు కాహారమమ్మినవారిని కఠినంగా శిక్షిస్తాము.

సురబయా జాతీయవాదుల కైవసమైంది

సింగపూర్, అక్టోబర్ 13: జావా యొక్క ఈశాన్యపు టంచున ఉన్న సురబయాలోని జపాను సైనికులందరిని ఇండోనీషియా జాతీయవాదులు పట్టుకొని నిర్బంధించారు. జావా ముఖ్యపట్టణమైన బటేవియాయొక్క రాకపోక మార్గాలన్నీ తెగగొట్టారు. జావా నుంచి సింగపూర్ చేరుకున్న ఒక బ్రిటిషు నౌకాశాఖాధికారి ఈవార్త తీసుకొచ్చాడు. "సురబయాలో పరిస్థితి విపరీతంగా ఉంది. జపాను సైనికులందరు నిర్బంధింపబడ్డారు. జపానువారి యుద్ధపు కార్యకలాపములు ఇండోనీషియా వారిచేరుల్లో ఉన్నయి. విమానాశ్రయము కూడా ఇండోనీషియన్ల హస్తగతమైంది. బటేవియాతో రాకపోకలన్నీ తెగగొట్టేశారు.

సేనానాయకుడు జనరల్ సర్ విలియమ్ స్లిమ్ ఇవ్వాళ సింగపూర్ వచ్చాడు. జావాకు సంబంధించిన పనిమీదనే స్లిమ్ ఇక్కడకు వచ్చాడనీ, పనియుగిసిన తర్వాత బటేవియా వెళ్లనున్నాడనీ ఇక్కడ అనుకుంటున్నారు.

"హిట్లర్ బతికేవుండవచ్చునని నేనుచెప్పలేదు"

ఐసెన్‌హోవర్ ప్రకటన

(అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్)

ఫ్రాంక్‌ఫర్టు, అక్టోబరు 12: "హిట్లర్ బతికేవుండవచ్చునని నేను చెప్పినట్లు ఒక డచ్చి పత్రికా విలేఖరి వార్త ప్రకటించాడు. ఇది పూర్తిగా తప్పు. నేను అన్న మాటలు వేరు." అని డ్వయిట్ ఐసెన్‌హోవర్ ప్రకటిస్తున్నాడు; ఇలా కూడా తెలియజేస్తున్నాడు. "ఇటీవల ఒక డచ్చి విలేఖరి నన్ను ప్రశ్నించగా హిట్లర్ మరణించాడని చెప్పడానికి ఖండితమైన సూచన ఏదీ లేదని స్పష్టపడుతున్నది అన్నాను."

హిట్లర్ సజీవుడయేవున్నాడని నమ్మడానికి కూడా ఆధారం కనబడనంలేదని కూడా తెలుపుతున్నాడు.

పార్లమెంటరీ ఉపసంఘములు

విధులనుగురించి పట్టాభిగారి వివరణ

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

బెజవాడ, అక్టోబరు 14: కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులున్నూ, అఖిలభారత కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సభ్యులున్నూ అయిన డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారిని కాంగ్రెస్ పార్లమెంటరీ ఉపసంఘములు ఏర్పాటు వాటి విధులనుగురించి ఆంధ్రపత్రిక విలేఖరి అడిగిన ప్రశ్నలు, అందుకు డాక్టర్‌గారిచ్చిన సమాధానములు ఇవతల పొందుపరచుచున్నాము.

ప్రశ్న: సెప్టెంబరు 16వ తేదీన పూనాలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గావించిన తీర్మానముప్రకారము అఖిలభారతకాంగ్రెస్ పార్లమెంటరీ ఉపసంఘమే వివిధరాష్ట్రీయుల అభ్యర్థులను నియమించవలెనుకదా; మరి ఇప్పుడు ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ సంఘము వారు ఏర్పాటుచేసిన ఎన్నికల ఉపసంఘం ఆ తీర్మానమునకు భిన్నంగాలేదా?

జవాబు: అఖిలభారత పార్లమెంటరీ ఉపసంఘం సెంట్రల్ అసెంబ్లీకి అభ్యర్థులను నియమించును. ఇప్పుడు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘము ఏర్పాటుచేసిన ఎన్నికల ఉపసంఘము రాష్ట్రీయసభలకు అభ్యర్థుల నియమించును.

ప్రశ్న: అఖిలభారత పార్లమెంటరీ ఉపసంఘం రాష్ట్రీయులనుంచి సభ్యులను కోఆప్తుచేసికొనుట దేనికి? సెంట్రల్ అసెంబ్లీ అభ్యర్థుల కడపటి పేరెక్కను సెంట్రలు పార్లమెంటరీబోర్డు ఈ కోఆప్షను చేసుకొనినమీదట చేయునా? అంతకుపూర్వమే నిర్ణయించునా?

జవాబు: రాష్ట్రశాసనసభలకు అభ్యర్థులను నియమించునప్పుడు రాష్ట్రీయులనుండి ఆయారాష్ట్రమునకు సభ్యులను కోఆప్తు చేసుకొంటుంది. సెంట్రల్ అసెంబ్లీకి అభ్యర్థులను నియమించునప్పుడు రాష్ట్రీయులనుండి కోఆప్షన్ ఉండదు.

ప్రశ్న: కేంద్ర అసెంబ్లీకి అభ్యర్థులను నియమించవలసినది కేంద్ర పార్లమెంటరీ బోర్డుగదా. ఆ సందర్భంలో రాష్ట్రీ కాంగ్రెస్‌సంఘములు తమకు చేసిన దరఖాస్తుల నన్నింటిని పార్లమెంటరీ ఉపసంఘమునకు పంపవలసిఉంటుంది. కాని మన రాష్ట్రీయులలో రాష్ట్రీకాంగ్రెస్ సంఘమే అభ్యర్థులనుఏర్పాటుచేసి పేరినట్లు తెలుస్తున్నది. ఇది పూనా తీర్మానమునకు విరుద్ధము కాదా?

జవాబు: రాష్ట్రీకార్యవర్గము సెంట్రల్ అసెంబ్లీకి అభ్యర్థులుగా వచ్చినవారి పేర్ల బాబితాను, తమ రిపోర్టుతో, తమసూచనలతోకూడా కేంద్రకమిటీకి పంపవలెనని ఉత్తరములు సర్క్యులర్లు ఉన్నవి.

పత్రికకు అనుజ్ఞయివ్వలేదు

బెజవాడ, అక్టోబరు 13: ఇదివరలో ఆగిపోయిన "స్టేట్స్‌మేన్" అనే పత్రికను తిరిగి ప్రకటించడానికి డా॥ పట్టాభి సీతారామయ్యగారికి ఇండియా గవర్నమెంటువారు అనుమతించలేదు. ఈ విషయము డాక్టరుగారు ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘసమావేశములో తెలియజేసినారు.

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు

పూనాలో 20 తేదీ సమావేశము

బొంబాయి, అక్టోబర్ 13: ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీవారు యేర్పాటుచేసిన పార్లమెంటరీ బోర్డువారు పూనాలో అక్టోబరు 20 తే సమావేశము అయి కేంద్ర శాసనసభ యెన్నికలకు అభ్యర్థులను నిర్ణయిస్తారని తెలుస్తూ ఉంది.

అక్టోబర్ 15 తే నాటికే రాష్ట్రీయ సంఘాలవారు వారి వారి సిఫారసులను తెలియజేయవలెనని కోరినారు.

అనేక రాష్ట్రాలనుంచి అభ్యర్థుల నామినేషన్లు పార్లమెంటరీ నాయకుడు సర్దార్ వల్లభాయి పటేలుగారికి అందినవి.

'శాసనసభలూ లేకుంటే శాసనోల్లంఘనం'

కాంగ్రెస్ కార్యవిధానంగూర్చి డాక్టర్ పట్టాభిగారి వివరణ

బెజవాడలో ఆంధ్రకాంగ్రెస్ సంఘ సమావేశ విశేషాలు

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

బెజవాడ, అక్టోబర్ 13: ఈ మధ్యాహ్నము రెండు గంటలకు దుర్గా కళామందిరము ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు టి. ప్రకాశంపంతులుగారి అధ్యక్షతన సమావేశము అయినారు. షుమారు 110 మంది సభ్యులు హాజరు అయినారు.

అసలు 141 మందికి ఆహ్వానములు పంపినారు.

ఆంధ్రజిల్లాలన్నింటి నుంచి దాదాపు 2000 మంది కాంగ్రెసు ప్రచారకులు, అభిమానులు ప్రేక్షకులుగా వచ్చినారు.

మరపిల్లి చిట్టిగారి ఏర్పాట్లు

రాష్ట్రీ కాంగ్రెస్ సభ్యులకున్నూ ఇతర ఆహూతులకున్నూ నగర కాంగ్రెస్ సంఘంవారు విడిది భోజనయేర్పాట్లు బాగాచేసినారు. మరిపిల్లి చిట్టి, పోతిన గణపతిరావు పాత్రుడు, పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మద్దాలిజగన్నాథంగారు ఈ యేర్పాటులను చాలా సంతృప్తికరంగా చేసి సభ్యుల అభినందనలకు పాత్రులైనారు.

వేదికపైన డా॥ పట్టాభి, కళా వెంకట్రావు, సంజీవరెడ్డి, శేషూరు సుబ్రహ్మణ్యం, యం. తిరుమలరావు, మంతెన వెంకటరాజు, హెచ్. సీతారామరెడ్డి, యస్. మల్లయ్య, కర్నాటక కాంగ్రెసు అధ్యక్షులు) కూర్చున్నారు.

1942 వ సంవత్సరము జూలై మాసములో అమలాపురములో ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు సమావేశము అయింది లగాయతు నేటి వరకున్నూ కాంగ్రెసువారు చేసినదంతా సభాధారంగా చేస్తూ ప్రకాశంపంతులుగారు ముచ్చటించి భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్య సంపాదన కోసము చేస్తున్న తీర్మానాన్ని అంగీకరించమని విజ్ఞాపనము చేసినారు.

ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘ కార్యదర్శి కళా వెంకటరావుగారు ఆయవ్యయపట్టిని స్రుత పరచినారు. వివిధ జిల్లాల కాంగ్రెసు సంఘాల నుంచిన్నీ నివేదికలు రాని కారణమువల్ల అన్ని వివరాలనూ చెప్పలేకుండా ఉన్నామనిన్నీ చెప్పినారు. ఆ యవ్యయ పట్టిని అందరూ ఏకగ్రీవముగా అంగీకరించినారు.

పార్లమెంటరీ ఉపసంఘములో ఈ తొమ్మండుగురూ సభ్యులుగా ఉన్నారు. 1. పట్టాభిసీతారామయ్యగారు, 2. ప్రకాశంగారు, 3. కళా వెంకటరావుగారు, 4. నీలం సంజీవరెడ్డిగారు, 5. కె.కోట్టిరెడ్డిగారు, 6. బెజవాడ గోపాలరెడ్డిగారు, 7. వేములకూర్మయ్యగారు, 8. పల్లంరాజుగారు, 9. కట్లూరి చంద్రరావుగారు

1942 వ సంవత్సరము ఆగస్టు ఉద్యమములో పాల్గొనకుండానూ వ్యక్తి సత్యాగ్రహములో పాల్గొనకుండానూ రాష్ట్రీయ కాంగ్రెసు సంపర్కత్వాన్ని అధ్యక్షులను పోగట్టుకొన్న వారిస్థానాలకు క్రొత్తగా యనర్హులైన సభ్యులను చేర్చుకొన్నారు.

ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెసు కార్యసంఘమువారు నామినేటుచేసిన పార్లమెంటరీ బోర్డును, తొమ్మిదిమంది సభ్యులతో ఏర్పాటుచేసిన దానిని యీ కమిటీవారు ఏకగ్రీవముగా అంగీకరించినారు

1942 వ సంవత్సరము ఉద్యమములో పాల్గొని క్రీస్తుశేషులయినవారిని గురించి సంతాపము తెలియజెస్తూనూ, వక్కణవారిని అభినందిస్తూనూ తీర్మానము చేసినారు

క్రిప్సుప్రతిపాదనలనూ వేవెల్ ప్రతిపాదనలనూ తీవ్రముగా విమర్శిస్తూనూ కాంగ్రెసువారు 1942 వ సంవత్సరములో చేసిన తీర్మానాన్ని సంపూర్ణముగా విశ్వసిస్తూనూ, స్వరాజ్యపోరాటము సాగించేటందుకే ఎన్నికలలో, పార్లమెంటున్నట్లున్నూ అందుకు అందరూ ఆమోదిస్తున్నట్లున్నూ ఒక తీర్మానము డా॥ పట్టాభి సీతారామయ్యగారు ప్రతిపాదించినారు. నీలం సంజీవ రెడ్డిగారు బలపరచిరి

ఈ తీర్మానాన్ని అందరూ ఏకగ్రీవముగాఅంగీకరించినారు

పట్టాభిగారి ఉపన్యాసం

పట్టాభిగారు తీర్మానమును ప్రతిపాదిస్తూ క్రిప్స్, వేవెల్ ప్రతిపాదనలు సరిపోల్చి మొదటనూచివర సమానమయే రెండవ దఫా వేవెల్ ద్వారా చేసిన సూచనలు అన్నారు. ఇది కేవలం ఊకదంపుడు విధానం అన్నారు మొదట చేసిన ప్రతిపాదనలను అంగీకరించితే సరే సరికాక వాటిని నిరాకరిస్తే అందులోని కొన్ని అధికారాలను మినహాయించి మిగిలిన సూచనలనే తిరిగి ప్రతిపాదించడం బ్రిటిష్ ప్రభుత్వం వారి నైజం అన్నారు ఉదాహరణగా 1919 లో శాసనసభలలో పర్సాస్వాతంత్ర్యం ఇచ్చినారని, 1935 లో ఆ స్వాతంత్ర్యాన్ని మినహాయించి వేసినారనీ పేర్కొన్నారు. ఇదే విధంగా 1927 లో ఉండిన కొస్తా కాకా రిజర్వేషను 1935 లో రద్దుకావడాన్ని తెలిపినారు. "1919 లో సైకధ్వవహారాలను శాసనసభలకు వర్తించే అధికారం ఉండెను. 1935 వచ్చేసరికి ఆ అధికారాన్ని తీసివేసినారు కొత్త చిక్కులను కూడా తెచ్చిపెట్టినారు అంకోశనచేస్తే కొద్ది మార్పులతో తిరిగి వెంటనే ప్రతిపాదిస్తారు"

డాక్టర్ గారు నీళ్లు సభినుగురించి ఇలా ప్రసంగించారు

ఎవరికైనా సరే ముందుగా నేను అనుమానించను. ప్రజలానీ నమ్ముతాను ఇది నా స్వభావం అయితే వేవెల్ చాలాబాగా

2 వ పేజీ చూడుము

'సైగాన్‌ను దగ్ధంచేస్తాము'

జాతీయవాదుల హెచ్చరిక

సైగాన్, అక్టోబర్ 13: ఫ్రెంచ్ ఇండోచైనా ముఖ్యపట్టణమైన సైగాన్లో, జాతీయవాదులు చైనావాళ్లు యిళ్లనేకం తగలబెట్టారు; ఇప్పుడు పట్టణమంతా తగలబెడతామని భయపెడుతున్నారు.

అన్నామీవారు సైగాన్‌ను విడిచిపెట్టి పోవలసినదని ప్రకటిస్తూ పట్టణమంతటా పోస్టర్లంటించారు; విడిచిపోని పక్షాన మరణశిక్ష విధిస్తామని తెలియజేశారు.

పట్టణంలో చాలచోట్ల చాటుగా పొంచిఉండి ఇంకా తుపాకులు కాలుస్తునే ఉన్నారు. ప్రెంచివారు సైగాన్ విడిచి పెట్టరాదని "కనుమతించ" మని అన్నామీవారి పోస్టర్లు ప్రకటిస్తున్నవి.

అన్నామ్ ముఖ్యపట్టణమైన హుయ్యాలో ఉన్న ఫ్రెంచివారికి ఆహారము మందులు సప్లయి చెయ్యడానికిగాను బ్రిటిషు ఫ్రెంచి ఉపచారవర్గ మొకటి సైగాన్‌నుండి విమానంలో బయలుదేరింది. హుయ్యా, చైనావారి యాజమాన్యం కింద ఉన్న ఇండో-చైనా ఉత్తరభాగంలో ఉంది. ఫ్రెంచివారిప్పుడక్కడ అపరిమితమైన దురవస్థలో ఉన్నారని తెలియవచ్చింది. మంకంగ్‌లో రాయిటర్ ప్రత్యేక విలేఖరిగా పనిచేస్తున్న డూన్‌కాంబ్ ఈ వార్త పంపాడు: చైనా ఆధ్రమణలోఉన్న ఉత్తర ఇండో-చైనా నూచ్చి ఫ్రెంచివారు మూడు యుద్ధనౌకలు దాఖలు చేశారని రూఢిగా తెలియవచ్చింది. చైనా విదేశాంగ కార్యాలయం వారు ఇప్పుడాయా నౌకలను పరిశీలిస్తున్నారు.

సైగాన్‌దగ్గర పోరాటము

న్యూయార్క్, అక్టోబరు 13: ఒక అమెరికన్ వార్తాసంస్థ సైగాన్‌నుంచి ఇవ్వాళరాత్రి ఈవార్త పంపింది:—

ఇండోచైనా సేనలకును ఫ్రెంచిసేనలకును జరిగిన సంఘర్షణలో 100 మంది అన్నామ్ వారును అన్నామ్‌వారి తరఫున పోరాడిన ఇద్దరు జపానువారును మరణించారు. సైగాన్ పడమటదిక్కున జరిగిన ఒక పోట్లాటలో 8 మంది ఫ్రెంచిసైనికులు హతులైనారు; 15 మంది గాయపడ్డారు.

గ్రామోద్ధరణకు చరఖాసంఘ సహాయము

సేవాగ్రాం, అక్టోబరు 13: అక్టోబరు 21 తేదీన యిచ్చట జరుగు అ. భా. చరఖాసంఘ ధర్మకర్తల సభకు గాంధిమహాత్ముడు అధ్యక్షత వహించును. ప్రస్తుత పరిస్థితులలో గ్రామస్థుల ఉద్ధరణకు చరఖా సంఘము తోడ్పడవలసినట్లు దానిని పునర్నిర్మించు విషయము వినాలింపబడును. గాంధిమహాత్ముడు యిచ్చటికి అక్టోబరు 22 తేదీన లేదా అంతకుముందే వచ్చునని తెలియుచున్నది. (అ. ప్రె)

సరిహద్దుగాంధీ అస్సాం పర్యటనం

పెషావర్, అక్టోబరు 13: ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖానుగారు త్వరలోనే అస్సాం పర్యటనం చేస్తారు.



టెంపరేచరు

మీ టెంపరేచరు 102కు ఎక్కువయి [illegible] మీకు [illegible] యిస్తాం [illegible] అయినకు లేక [illegible] ప్రయత్నము చేయకపోయినచో [illegible]

[illegible]

కేశవర్ధని అరాలు 0-12-0 కేశవర్ధని షాంపూ అరాలు 0-12-0 కెవర్ధని క్రీం రూ 1-0-0

[illegible]

సౌత్ యిండియా కెమికల్సు,
158, [illegible] రోడ్డు, [illegible]

ప్రకటన

సోమవారం మహార్జనమి మా కార్యాలయానికి సెలవు. 16-న తేదీ పత్రిక వెలువడును.

మేనేజరు.

14తేదీరాత్రి2గంటలు

పాతస్టాండర్డు టైము అమలులోనికి వచ్చును

రాత్రి 2 గంటలకు రైళ్లను ఆపెదరు

న్యూఢిల్లీ, అక్టోబరు 13: 14-వ తేదీ రాత్రి 2 గంటలకు భారతదేశమునందంతట పాతస్టాండర్డు టైము అమలులోనికి వచ్చును. 14 తేదీ రాత్రి 2 గంటలకు గడియారములను ఒకగంట వెనుకకు ఆనగా ఒంటి గంటమీదికి త్రిప్పెదరు. ఇందువల్ల గడియారములు చూపు టైమునకు వచ్చుచున్న రైళ్లటైమునకును సమన్వయభావ మేర్పరుపవలసిన సమస్య యేర్పడును. 14 తేదీ రాత్రి 2 గంటలవేళ, అవసరమైనంతసేపు రైళ్లను ఆపి ఈసమస్యను వైశ్యేవారు పరిష్కరించెదరు. రైళ్లటైమును క్రొత్త స్టాండర్డు టైముకు అనుసరణముగా చేయుటకుగాను 14 తేదీ రాత్రి 2 గంటలవేళ రైళ్లు యేస్టేషను చేరునో అచ్చట పశ్చాలమున వచ్చినరైళ్లను, ఒక్క గంటకంటె తక్కువ ఆలస్యంగా వచ్చిన రైళ్లను అన్నిటిని ఆపివేసెదరు. రైళ్వేటైములో మార్పేమియు నుండదు. అది ఇండియన్ స్టాండర్డు టైముపై నాధారపడియుండును. అవసరమైనయెడల కలకత్తా సబర్బన్ రైళ్ల కాలక్రమ పట్టికలలో మార్పులు జరుగవచ్చును.

బెంగాలు, ఆసాములో మార్పుండదు

కలకత్తా, అక్టోబరు 13: అక్టోబరు 15 తేదీనుండి బెంగాలుప్రభుత్వ కార్యాలయములు బెంగాలు టైమును అనుసరించును. ఈ టైము గ్రీన్‌విచ్ టైముకంటె 6½ గంటలు ముందుగానున్నది. ప్రభుత్వ కార్యాలయములు ప్రాతటైము నవలంబించి నప్పటికి బెంగాలువందలి రైల్వేలు, పోస్టు టెలిగ్రాఫుశాఖలు తక్కిన భారతదేశముతోబాటు ప్రాతస్టాండర్డు టైముకు మరలును.

ఆసామునందలి ఇండియన్ స్టాండర్డు టైములో మార్పుండదని ఆసామ్ ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది. అసాము టైము యిప్పటివలె గ్రీన్‌విచ్ టైముకంటె 6½ గంటలు ముందుగా నుండును. (అ. ప్రె.)

వంగదేశములో కాంగ్రెస్ ప్రతికూల చర్యలు

రాష్ట్రీయకాంగ్రెస్ కార్యనర్గచర్య

కలకత్తా, అక్టోబరు 13: వంగరాష్ట్రీయ కాంగ్రెస్‌కమిటీ కార్యకర్గసభ నేడు శ్రీమతి లావణ్య ప్రభావతీసతి అధ్యక్షతను జరిగెను. కొన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీల ప్రవర్తనము విషయమై సభవారు విచారించిరి. ఈ కమిటీలయందలి కొందరు సభ్యులు జాతీయతకును, కాంగ్రెసుకును ప్రతికూలముగా వ్యవహరించుటవల్ల సదరు కమిటీలపనికి అంతరాయము కలుగుచుండెనని సభవారు అభిప్రాయపడిరి. ఈ కమిటీల పునర్నిర్మాణమునకు సంబంధించిన విషయములను విచారించుటకు సభవారొక ఉపసంఘ మేర్పరచిరి. కేంద్ర ఎసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్లు ఆహ్వానింపవలసిన దని మరియొక తీర్మానముద్వారా సభవారు వి. సి. సి. సి. కార్యదర్శిని కోరిరి.

(అ. ప్రె.)

కమలాదేవి చట్టోపాధ్యాయ

బెజవాడ, అక్టోబరు 13: చేబ్రోలులో కాంగ్రెసు (స్త్రీల) శిబిరములో ఉపన్యాసముచేసి శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ యీరోజు సాయంత్రము బెజవాడ వచ్చినారు. ఈ సాయంత్రము పెద్ద బహిర్మండపమునకు సభలో ఉపన్యాసము చేసినారు. సభకు కాశేశ్వరరావు పంతులుగారు అధ్యక్షత వహించినారు. కమలాదేవిగారు భారతీయులకు పరిపాలనాధికారము యివ్వడానికిచేస్తున్న ఆలస్యాన్ని గురించి అతితీవ్రముగా విమర్శించినారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకే యావన్మందీ త్రికరణశుద్ధిగా ఓటు నివ్వవలసిందని ఉద్బోధించినారు.

ప్రకాశంపంతులుగారు

ఓటర్లజాబితాలో పేరులేదు

బెజవాడ, అక్టోబరు 13: ఓటర్లజాబితాలో మీ పేరులేదని వర్తమానము వచ్చినందువల్ల ట. ప్రకాశంపంతులుగారు రాత్రి కలకత్తా మెయిలులో ప్రయాణమయి మద్రాసు వెళ్లిపోయినారు. అందువల్ల పంతులుగారు యీ ప్రాంతాలలో నిశ్చయించుకొన్న కార్యక్రమము ఆగిపోయెను



గుడివాడలో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఆంధ్ర హోమియోపథిక్ కళాశాల ప్రారంభోత్సవం చేసినారు.

రాజమహేంద్రవరం విద్యార్థి కాంగ్రెస్



రాజమహేంద్రవరంలో మద్దూరి అన్నపూర్ణయ్యగారు విద్యార్థి కాంగ్రెస్ ఆఫీసు ప్రారంభోత్సవం చేసినారు.

భారతజాతీయసేన

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: స్వతంత్ర భారతసేన డిఫెన్సు సంఘము ఇవ్వాళ మధ్యాహ్నం తిరిగి సమావేశమైంది. సమావేశానికి పూర్వము, భులాభాయ్ దేశాయి, అసఫ్ అలీ 'రెడ్ ఫోర్టు' కు వెళ్లి అక్కడ నిర్బంధింపబడిన ముగ్గురు స్వతంత్రభారతసేన ఆఫీసర్లతో మాట్లాడి వచ్చారు. వచ్చేనెల ప్రారంభంలో వీరి కేసులు విచారింపబడనున్నవి.

లాహోరు హైకోర్టు న్యాయమూర్తి అచ్చరామ్ సేటి డిఫెన్సు సంఘ సమావేశానికి వచ్చారు. కోర్టు మార్షల్ కానున్న ముగ్గురు ఆఫీసర్లలోనూ ఇతనికుమారుడు కాప్టెన్ సేగల్ ఒకడు.

డా॥ కైలాస్‌నాథ్ కట్జూ, ఇంద్రాడే, రఘునందన్ శరణ్ సమావేశానికి వచ్చారు. పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ వచ్చేవారం ఢిల్లీ వస్తాడని కోర్టు మార్షల్ కానున్న ఆఫీసర్లను కలుసుకుంటాడని అనుకుంటున్నారు.

రుసాన్సీరాణీదళ నాయిక మిస్ లక్ష్మి పట్టుబడినది

కొలంబో, అక్టోబరు 13: మలయా సింగపూర్లలో స్వతంత్ర భారతసేనకై 'జాన్సీరాణీదళాన్ని నిర్మించి నాయకత్వం వహించిన కాప్టెన్ లక్ష్మి బ్రిటిషు సేనలకు పట్టుపడ్డది; ఇప్పుడామె రంగూనులో ఉన్నది. ఈమె మద్రాసులో ఒక సుప్రసిద్ధ కుటుంబానికి చెందినది. 1942లో ఈమె సింగపూరులో ఉండేది. సుభాస్‌తోచేరి స్వతంత్రభారత సేనలో ఒక స్త్రీ దళాన్ని నిర్మించింది; వెనుకటి తిరుగుబాటు రోజుల్లో ప్రసిద్ధికెక్కిన జాన్సీ రాణీకిరీట తనపేరునకే నామకరణంచేసింది. ఈ స్త్రీదళంలో చాలామంది మలయాలోని భారతకుటుంబాల్లోంచి వచ్చినవారే. వివిధఆయుధాలు వాడటంకూడా వీరికి నేర్పారు.

బర్మాలో జపానుసేన పడిపోయిన తరువాత ఈదళం నెల్లా నెడదెరపోయింది. మిస్ లక్ష్మి స్వతంత్రభారత సైనికులకు చికిత్స చేస్తూ కొంతకాలం పాటు 'కాలాలో' ఉంది. తరువాత తరువాత బ్రిటిషువారికి కూడా సాయంచేస్తూనేవచ్చింది. స్వతంత్రభారత సేనలో చాలామంది లాగానే మిస్ లక్ష్మికూడా జపానువారికి బాగా ప్రతికూలురాలు.

బెవిన్, మోలటోవ్‌కు క్షమాపణ చెప్పాడు?

— ఒక విలేఖరి ప్రకటన

(యునైటెడ్ ప్రెస్)

లండను, అక్టోబరు 13: అగ్రరాజ్య మండల సభలో బ్రిటిషు విదేశమంత్రి ఎర్నెస్టు బెవిన్, మోలటోవ్‌ను క్షమాపణ కోరవలసి వచ్చిందని 'న్యూ స్టేట్సుమన్ అండ్ నేషన్' అనే పత్రికలో ఒక వ్యాఖ్యాత రచనాన్ని బయట పెడుతున్నాడు. ఇతడు తెలుపుతున్న వివరాలు ఇవి: "కామన్సుసభలో బెవిన్ తన ప్రకటనను ఎంతో నిబ్బరంతో చేశాడు. వితే, అగ్రరాజ్య ప్రతినిధులు సమావేశములో మాత్రము స్థిర చిత్తులని కనబడచబోయి అసభ్యంగా ప్రవర్తించడం జరిగింది.....మనం మోలటోవ్ పద్ధతులు హిట్లర్ పద్ధతులని ఆక్షేపించాము. బెవిన్ అంటకంటే ఏమి ఘనంగా ప్రవర్తించాడని ప్రశ్నించవలసి వస్తున్నది."

ఆంధ్ర కాంగ్రెస్ పార్లమెంటరీ కమిటీ

ఆంధ్రకాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సభ్యులందరూ 15 వ తేదీ ఉదయం డా॥ పట్టాభిసీతారామయ్యగారింటి మద్రాసు వస్తున్నారు. కామర్సు, భూస్వాములు, మద్రాసు జనరల్ నియోజకవర్గాలనుంచి కేంద్రశాసనసభకు అభ్యర్థుల నేర్పాటు చేయుటకు యీమే తమిళ, కర్ణాటక, కేరళ కమిటీవారితో సంప్రదిస్తారు

'మార్క్స్ ఆశయానికి రష్యా దూరమైంది"

అమెరికన్‌శాసనసభ్యుని ప్రకటన

[అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్]

పారిస్, అక్టోబరు 14: యుద్ధానంతర రష్యా పరిస్థితిని గురించి అమెరికన్ రిపబ్లికన్ ప్రతినిధి కారల్‌మంట్ ఈవిధంగా తెలియజేస్తున్నాడు: "రష్యాలోశ్రామిక వర్గ విధానం తలకు ఎత్తింది. ప్రతిఒకరూ అందరి క్షేమం కోసం, అందరూ ప్రతిఒకరికోసం అంకోసం పాటుపడాలనే పవిత్రాశయం వాళ్లనాదీ జలాలలో కలిసిపోయింది.... రష్యాలో వివిధ రకాల ప్రత్యేకాధికారాలు ద్యోతకమైనవి. అమెరికాలోనూ, తదితరప్రాంతాలలోనూ నడుపుతున్నంత సమర్థతతో రష్యన్ ప్రభుత్వం తనదేశీయ వ్యవహారాలను నడపలేక పోతున్నది."

ఈ అమెరికన్ ప్రతినిధి మొత్తం 20 దేశాలను చూసి, స్వదేశానికి తిరిగిపోతున్నాడు. ఇతడు ఇంకా ఇలా తెలియజేస్తున్నాడు: "రష్యాకారల్ మార్క్స్ సిద్ధాంతానికి చాలామారుమైపోయింది. రష్యనులేదాన్ని అంగీకరిస్తున్నారు. అవి లెనిన్ ప్రవేశపెట్టిన మార్పులు. స్టాలిన్ వాటిని ఆధునికం చేశాడు... రష్యాలోశ్రమిలిటరీ, ప్రభుత్వవర్గాలు మిగతవారికి లేని ప్రత్యేకసౌకర్యాలను, అధికారాలను కలిగివున్నారు. ఈ తరగతులకు చెందినవారు ఆదాయపుపన్ను కట్టనక్కర లేదు. రేషన్ కార్డులకూడా అక్కరలేదు."

అమెరికా రేవుపనివారల సమ్మె ముగింపు?

న్యూయార్కు, అక్టోబరు 13: సమ్మె చేసిన అమెరికా రేవుపనివారలు చాలా మంది యీవాళనుండి తిరిగి పనికి వస్తున్నారు. దానిమూలాన సమ్మెక్లిష్టస్థితి కొంత తగ్గింది. అన్నిప్రాంతాలలో పనివారు తిరిగి పనిలోకి చేరుతున్నారు. కాని సమ్మె పూర్తిగా అంతమైనదో లేదో యూనియన్ నాయకులు నిర్ధారణగా తెలుపలేదు.

దాదాపు 2 లక్షల పనివారికి సంబంధించే పొస్టుగుమాలవారి తగాదా పరిష్కారమైన మూనలేమీ తెలియలేదు.

హాలీఉడ్‌నందలి కొలంబియా సినిమా స్టూడియోవద్ద అసంఖ్యాకమైన టికెట్లు సమావేశమైనారు. కాని పోలీసులు వారిని మంచలించుటచేత పనికిపోయే కార్మికులను వారు అడ్డుకోవలసలేదు. వార్నరు బ్రదర్సు స్టూడియోవద్ద మాత్రం గత వారం అల్లరులు జరిగాయి. (అ. అ. ప్రె.)

'అర్జెంటినాలో ప్రజాతలహము

వీధులలో డజనులకొలది హతులైనారు

బోనైర్సు, అక్టోబరు 13: దక్షిణ అమెరికాలోని అర్జంటినా ముఖ్యపట్టణమైన బోనైర్సునగరంలో గతరాత్రి గొప్ప పోరాటం జరిగింది. ఈ పోరాటంలో డజనులకొలది గా మరణించి పడియున్నారు. ఇంకా చాలామంది గాయపడియున్నారు.

జనరలు ఎడ్లిమిరో ఫారెలుగారు లేమ ప్రధాన మంత్రిపదవికి రాజీనామా యిచ్చిన తర్వాత వీరి మంత్రివర్గం యావత్తూ తొలగిపోయినది.

నూతన నైసుప్రెసిడెంటు కర్నలు పెరానుగారు విప్లవకారులచే నిర్బంధింపబడిరి.

అర్జెంటినాలోని పోలీసుశాఖకు కొత్త అధిపతిగా వచ్చిన కర్నలు మిట్టెల్ బాక్సుగారి ఉత్తర్వుల ననుసరించి మిలిటరీ క్లబ్బుకు చెలు పలగా పోలీసుబలములు సమావేశమైనవి. సుప్రీం కోర్టుద్వారా సైనికాధికారము అధికారము తీసికోవలసినదిగా ఈపోలీసు అధికారులు ఒత్తిడిచేశారు.

అర్జెంటినాయొక్క మిలిటరీ అధికారవర్గములు కాంపోడెల్ మామోయండి ముఖ్యపట్టణమైన బోనైర్సుకు వచ్చి, నగరమును ఆక్రమించగలవు. బోనైర్సు నగరంలోనే ఉన్న సైనికాధికారవర్గములు ఆవలోన్ గారికి (కొత్తయుద్ధమంత్రికి) సహాయంగా నిలువబడి ఆధిపత్యం వహించకూడా, కాంపోడెల్ మాలమోనుండి వచ్చే సైనికాధికారవర్గం అడ్డగించగలదు.

గతరాత్రి బోనైర్సులో మిలిటరీ క్లబ్బువద్ద చేరిన జనసమూహంమీద పోలీసులు తుపాకులు కొట్లాటవల్ల 40 మంది మరణించిరి. 300 మంది గాయపడిరి.

"హిట్లర్" పేరు పోయి "హిల్లర్" అయింది

హాంబర్గు, అక్టోబరు 13: జర్మనీ నియంతయైన అడాల్ఫ్ హిట్లరు యొక్క తమ్ముని పేరు ఆలాయి హిట్లర్ - (ఇతడు హాంబర్గుపట్టణంలో జర్మనీలోనే ఉన్నాడు - తాను హిట్లర్ అనే పేరుతో సంచరించడం చాలా చిక్కులకు కారణమవుతూ ఉన్నది కనుక తన పేరును "ఆలాయి హిల్లర్" అని మార్చుకొనుటకు తనకు అనుజ్ఞ ఇవ్వవలసినదిగా హాంబర్గులోని అధికారులను కోరియున్నాడు.

ఆంధ్ర గానకళామండలి దసరా ఉత్సవాలు

చెన్నపట్నం, అక్టోబరు 14: ఆంధ్ర గానకళామండలివారు జరుపుతున్న దసరా ఉత్సవాలలో రెండవరోజు కార్యక్రమం నిన్నను పురసవాకంలోని ఇ. ఎల్. ఎం. ఎఫ్. హైస్కూలులో జరిగింది.

శ్రీమతి నాళం రామలింగేశ్వరరావు గారు త్యాగరాయనగరంలో నడుపుతున్న నాట్యవిద్యాశాలకు చెందిన బాలికలూ, ఉపాధ్యాయుడు శ్రీ సి. రామమూర్తిగారూ వివిధరకాల నృత్యాలను ప్రశంసనీయముగా ప్రదర్శించారు.

ఈ ఉత్సవాలలో మిగతా మూడు రోజుల కార్యక్రమాలూ విక్టోరియా పబ్లిక్ హాలులోనే జరుగుతాయి.

3-వ రోజు కార్యక్రమం సక్కుబాయి నాటకం. ఇది 14-వ తేదీ సాయంత్రం 6 గంటలకు.

4-వ రోజు కార్యక్రమం 'ధీరాజ్య పతనం' అనే నాటకం. ఇది 15-వ తేదీ సాయంత్రం 6 గంటలకు.

5-వ రోజు కార్యక్రమం 'పలుకరాకాల కాలక్షేపం' ఇది 16-వ తేదీన. ఈ కాలక్షేపం కార్యక్రమంలో ప్రసిద్ధ హాస్యనటులూ, సినిమాతారలూ పాల్గొంటారు.

అం. కాం. సంఘం

1 వ పేజీ తరువాయి

యిలీమనిషి అని సిగ్లూసభారంభసభలో అనుకున్నాను. ఆయన జూలై 11 వ తేదీ గాంధిజీతో సంభాషించినాడు. మర్నాడు ఆజాద్‌తో సంప్రతించినాడు. కాంగ్రెసునూ, లీగును తమతమ జాతితాలను ఇవ్వమన్నారు. తానూ ఒక జాతితా తయారుచేస్తానన్నారు. కాంగ్రెస్ తన జాతితాను పంపింది. లీగ్ పంపలేదు. సిగ్లూసభ ఆఖరుదశకు వచ్చింది. ఆజాదు గారు-లార్డు వేవెల్‌ను ఆయన తయారు చేసిన జాతితాను చూపవలసిందిగా కోరినారు. ఆయన బహిరంగపరుప నిరాకరించినారు. తన కార్యకర్గమును తృప్తిపరచవలసివుంటుందని కూడా రాష్ట్రపతి వేవెల్‌కు తెలిపినాడు. అయినా తనజాబితాను వెల్లడిచేయనన్నాడు. అది మీకు సంతృప్తికరంగా ఉండదన్నారు. ఏ ఒక్కరు అడ్డుపడినా దేశఅభివృద్ధిని ఆపియుంచనన్న వేవెల్ జులై 14 న. సిగ్లూసభకు స్వస్తి వాచకం పాడినారు. ఇంక వేవెల్ నిజాయితీ గల మనిషిఅని అనుకోవడం ఎలా? ఆయనమీద నమ్మకం ఉంచడము ఎలాగ?"అని పట్టాభిగారు ప్రశ్నించినారు.

బ్రిటిష్‌ప్రభుత్వంవారు గత 16న గావించిన ప్రతిపాదనలను విమర్శిస్తూ డాక్టర్ గారిలా ప్రసంగించినారు.

"బ్రిటిషువారు ఎప్పుడూ ఇండియా విషయంలో నాటకం ఆడుతూనే ఉన్నారు. వీరి రాజనీతి చాలా వింతగా ఉంటుంది. పాత బాధల పోగొట్టడానికని కొత్త బాధలు కలిగించి కొత్త బాధల్లో పాతవి మరిచిపోయేటట్లు చేయడమే దీనిలో ఉన్న సారము. గత జూన్ ప్రతిపాదనలు, క్యాబినెటు ప్రతిపాదనలు ఈ రాజనీతికి అనుగుణంగానే ఉన్నాయి."

కాంగ్రెస్ బలమును గురించి డాక్టర్ గారిలా చెప్పారు.

"పామునుతల చితక పొడిచి తోకాడిస్తూ ఉంటే కాసేపటికి అదే చచ్చిపోతుందన్న చేష్టే ప్రతి ఉద్యమమప్పుడూ కాంగ్రెసు తల చితక పొడిచేశాం, దానివలని అయిపోయిందని బ్రిటిషు ప్రభుత్వం భ్రమలో పడుతూ వచ్చినదనీ, కాని ఎప్పటికప్పుడు కాంగ్రెసు పునరుత్తేజంతో నిలబడుతూ వచ్చినదనీ, కాంగ్రెసుతో సమాధానపడక ప్రభుత్వానికి తప్పటంలేదు."

ప్రసంగాన్ని ముగిస్తూ కాంగ్రెస్ కార్యవిధానాన్ని వివరించారు. కాంగ్రెస్ హస్తం,విడువు ఉందన్నారు. "పీటుగా ఉంటే, సాధ్యమైతే శాసనసభ కార్యక్రమం రాయబారాలు, అవసరం అయితే ప్రత్యక్ష పోరాటం" అన్నదే కాంగ్రెస్ విధానం అని స్పష్టంచేసినారు. అనగా—శాసనసభ లేకపోతే శాసనోల్లంఘనం—అన్నారు. రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకే వోటుచేయాలని హెచ్చరిస్తూ ఈ దేశంలో రెండే పార్టీలు ఉన్నవనీ, అవి కాంగ్రెసూ, బ్రిటిషుపార్టీ లనీ, మిగతా పార్టీలు అటు బ్రిటిషువారిలో కన్నా చేరాలి. లేకపోతే కాంగ్రెసులో నన్నా చేరాలన్నారు. పేరు ఏదైనా కాంగ్రెసునే ఎదిరించే వారందరూ బ్రిటిషు పార్టీకి చెందినవారేనని చెప్పినారు. కిందటి ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఈ రాష్ట్రంలో రెండుస్థానాలు పోయినవనీ ఈసారి అన్నిస్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించితీరాలని ఆశించినారు.

ఇతర తీర్మానాలు

ఆలీపురం జైలులోని రాజకీయఖైదీలను పెట్టే అమానుషమైన బాధలు యీ సంఘం తీవ్రంగా గర్హించుతూ, తీర్మానం చేసింది.

బర్మాను, జపాను ఆక్రమించిన పుడు అక్కడనుంచి భారతదేశానికి వచ్చిన భారతీయ కాంగ్రెసీయులు ఆస్తిపాస్తులు పోగొట్టుకున్నారు. కాబట్టి వారికి జిల్లా కాంగ్రెసు సంఘాలు సహాయంచేయవలసిందని కోరుతూ.

చిత్తూరు జిల్లాలో మిలిటరీ వుపయోగార్థమై కట్టి కట్టడాలు ఈ అవసరం తీరటంతోటే పడగొట్టివేయటంకాని, అమ్మివేయటంగాని చేయక అక్కడికి చేరువనే వున్న మదనపల్లి కాలేజీలోరియానికి యివ్వాలని అంతేగాక యితర ప్రాంతాలలోని కట్టడాలను కూడా ప్రజోపయోగానికి వినియోగించాలని.

నేషనలిస్టు ముస్లింల తరఫున ఎన్నికలలో నిల్చినవారికి సంపూర్ణ సహకారం యివ్వాలని తీర్మానములను చేసినారు.

నీలగిరిప్రదేశంలోని ఆంగ్రుల అగచాట్లను విచారించుటకు ఈదిగువ ముగ్గురు సభ్యులు గల ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు. 1. శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావు. 2. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, 3. శ్రీ తెన్నేటి విశ్వనాథం.

మహాత్మా గాంధీగారు కిరెంబరు మాసంలో దక్షిణ భారత హిందీప్రచారక సభ రజతోత్సవాలకు మద్రాసు ఎలాగూ వస్తున్నారు గనుక, అట్లాగే ఆంధ్రదేశం కూడా సందర్శం చేయాలనినదనియూ, మహాత్ముని కోరుచు ఒక తీర్మానముచేయబడ్డది.

రాత్రి 8 గంటలకు సభ ముగిసింది. ఈరాత్రి ప్రకాశంగారు వేలూరుకు బయలుదేరి వెళ్లినారు.

పట్టాభిగారు రేపు రాత్రి మెయిలులో మద్రాసు వెళ్లెదరు

ఆంధ్రహరిజనులు

కాంగ్రెసునే అనుసరించవలెను

బి. యస్ మూర్తిగారి ఉద్బోధన

బెజవాడ, అక్టోబరు 13 నిన్న సాయంత్రము గాంధీపార్కులో మద్రాసు గవర్నమెంటు రూలీ పార్లమెంటరీ కార్యదర్శి బి. యస్ మూర్తిగారు ఉపన్యసిస్తూ ఆంధ్రదేశములో హరిజనులందరు న్నూ కాంగ్రెసును ఆమోదిస్తున్నారనిన్నీ రాబోయే ఎన్నికలలో కాంగ్రెసుకు అఖండ విజయము కలగడానికోసము ఆతురపడు ఆతున్నారనిన్నీ చెప్పినారు షెడ్యూల్డ్ కాస్ట్సు ఫెడరేషన్‌వారి ప్రయత్నాలన్నీ నిష్ఫలములు అనిన్నీ ఈ సమయ యీ ఫెడరేషన్‌వారు పూనాలో చేసిన తీర్మానము తప్పుదారిపట్టింది అనిన్నీ హరిజనులందరున్నూ ఏకము అయి కాంగ్రెసుకు విజయము చేకూర్చి స్వతంత్రభారత స్వరాజ్య పరిపాలనములో సరిసమాన భాగస్వాములు కావలసిందనిన్నీ ఉద్బోధించినారు

కేంద్ర ఎసెంబ్లీ ఎన్నికలు

బరిస్సాలో కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయము

కటకము, అక్టోబర్ 12 రాబోవు కేంద్ర ఎసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పక్షమున కటక్-పూరి నియోజకవర్గము నుండి పోటీచేయుటకు శ్రీ భువన నందన దాసుగారిని, (ప్రస్తుత సభ్యుడు) సాంబల్‌పూరు-బాలసోరు నియోజకవర్గము నుండి పోటీచేయుటకు శ్రీ భగీరథ మహాపాత్రగారిని రాష్ట్రీయ కాంగ్రెస్ కార్యవర్గమువారు నియమించిరి. ఇప్పుడు సభ్యుడుగానున్న పండిత నీలకంఠదాసుగారి దరఖాస్తుతో సహా 3 దరఖాస్తులు వచ్చెను. (అ. ప్రె)

బాపట్ల వ్యవసాయ కళాశాల

ఆంధ్రవిశ్వ విద్యాలయ అనుబంధం

కమిషను నియామకం

చెన్నపురి, అక్టోబరు 14 బాపట్ల వ్యవసాయ కళాశాలను ఆంధ్రవిశ్వ విద్యాలయానికి అనుబంధించే విషయాన్ని విచారించటానికి ఈ క్రింద అనుభవజ్ఞులు, శాస్త్రజ్ఞులు గల కమిషను నియమింపబడింది —సర్ టి. ఎస్ వెంకట్రామన్, ప్రో॥ సూరి, డా॥ వేణుప్రసాద్, డా॥ బాల్, శ్రీ ఎం ఒ పార్థసారథి అయ్యంగార్, శ్రీ భలేరావుగారులు. ఈసంఘము వారు ఈ నెలఖరులోపలవచ్చి, వైఖండ ర్భంలో బాపట్ల కళాశాలను దర్శిస్తారు.

వేరొక మెడికలు కాలేజీ

మద్రాసురాష్ట్రంలో వైద్యశిక్షణ యితర రాష్ట్రాలకన్న బాగాయుండును కనుక, యితర రాష్ట్రాలవారికి యిక్కడ విద్య నేర్పాలని కేంద్రప్రభుత్వంవారు కోరినందున, కేంద్రప్రభుత్వం ఖర్చుపై వేరొక వైద్యకళాశాలను మదరాసు ప్రభుత్వంవారు స్థాపింపనున్నారని తెలియుచున్నది ఇది కోయంబటూరు, లేక గుంటూరు లేక కాలికటులో ఏర్పాటుచేయబడును

ఇండోనీషియా విప్లవదమనానికై బ్రిటిష్ సాయం

లండన్, అక్టోబర్ 13 ఇండియా, ఎమెరికా,ఫిలిప్పీన్సు,సంయుక్తజాతులలో ఇండోనీషియాకు సభ్యత్వ మిప్పించవలసినదని, జాతీయవాదులు కోరుచున్నట్లుగా ఇండోనీషియన్ ఆర్గన్ వేడుకవార్త ప్రకటించినది భారత జాతీయ నాయకుడైన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు, ఎమెరికా కార్యదర్శియైన బైర్నెస్సుకు, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడైన ఓస్మెనాకు డాక్టరు సాకార్నో తంతివ్వారా విజ్ఞప్తు లంపాడనికూడా ప్రకటించిరి.

అక్టోబర్ 23 న జరుగనున్న వాషింగ్టన్ సమావేశంలో ఇండోనీషియాను కూడా పాల్గొన నివ్వవలసినదని రేడియో ద్వారా విజ్ఞాపించారు

ఇదిలాండన్ విదేశాంగమంత్రి ఎల్కానాన్ ప్లాక్సు లండన్లోఉండి, ఇండోనీషియా విప్లవ దమనానికై బ్రిటిషువారితో ఒప్పందం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాడు

మనవి

కంసాలి పనికిని, గడియారముల పనికిని కావలసిన U. M. V. ఆకురాళ్లు, రంపం తీగెలు, స్ప్రింగులు, అద్దములకు (Swiss Made) వగైరాలు దెలిపడికి వీలు అర్డర్లు ముందుగా అడ్వాన్సుతో మాకు రిజిస్టరు చేసుకోవలెను.

S. V, R. C. RAO & CO.,
Importers, Cocanada.

ప్రకటన

మేడి శెట్టి సోమయ్య మైనరు గార్డియన్ సినతల్లి కీ॥ రామమ్మ ప్రచురించునది ఏమనగా :— సదరు మైనరు తల్లి గరటమ్మ పిల్లవానిని వదిలి వేసిన తరువాత గుంటూరు మేజిస్ట్రేటు కోర్టు, కోర్టువారిచే ఇప్పించబడిన గుంటూరు రోడు కొరిటిపాడులో డోరు నెం 2/75 రు ఇల్లు స్థలము మున్నూ 164/2 లో యు 0-50 ట్ల ఈనాం మెరక భూమిన్నీ మైనరుది అయి వున్నది. సదరు ఆస్తి గరటమ్మగాని ఇతరులు గాని అన్యాక్రాంతము చేయ వీలు లేదు. ఆ ఆస్తి ఎవరు కొనరాదు.

మెండరు

ఎం. ఎస్. ఎం. రైల్వే, పిడుగురాళ్ల వద్ద వున్న 25084 పనికి వచ్చు రెండు మణుగుల సైజు గోనె సంచులు కొనుటకు టెండర్లు కావలెను. కొనవలచినవారు దిగువ సంతకముచేసినవారికుండి తెంయ ఫారములను వుచితముగా పొందవచ్చును. ధరావతు క్రింద రు 100/- లు బ్యాంకులో గాని ట్రెజరీలో గాని కట్టి సదరు చలానా రశీదుతో టెండరు ఫారమును పూర్తిచేసి 25-10-[illegible] తేదీలో గా పంపవలెను. అధరులు అంగీకారమునకు 15-11-45 తేదీ వరకు పెట్టియుంచవలెను.

D. K. V. RAGHAVA VARMA,
Controller of Supplies (Disposals)
"United India Life Buildings"
Esplanade, MADRAS.

ఒక అద్భుత సృష్టి

మ్యాజిక ఉంగరం

ఇది యింత్రజాల మహిమతో తయారు చేయబడినది. ఈ ఉంగరం ధరిస్తే అన్ని విషయాల్లో జయం పొందుతారు. దుష్ట గ్రహముల బాధవుండదు. దీనివల్ల యితరులు వశ్యులగుదురు. ప్రేమ, వ్యాజ్యము, పుర్యోగములలో జయము కలుగును. చాలధనము సంపాదించెదరు. ఇది అంగరక్షగా పని చేయును. ఒకసారి వాడిచూచి దీని అద్భుత ఫలితములను మొదటి రాత్రికే చూడుడు.

ధర రు. 2-4-0, పోస్టేజి అ. 12 లు.

7 (2-102)

Prof. J. P. GUPTA,
Beet No. 39, LAHORE.

గుడివాడ మ్యునిసిపాలిటీ పరిపాలన

గుడివాడ, అక్టోబరు 5: గుడివాడ మ్యునిసిపాలిటీ 1944-45 పరిపాలనా నివేదికపై జిల్లా కలెక్టరుగారు యీలా తెలిపారు: — నీతిపాలు నివేదికలోని రోడ్లు పరిస్థితిని గురించి ప్రభుత్వం ఆక్షేపిస్తూ రోడ్లు అభివృద్ధికి తన సలహాలను ఇచ్చింది. ఐనా, కొన్ని ముఖ్యమైన రోడ్లు తప్ప మిగతా వాటి విషయములో ఏ విధమైన శ్రద్ధా తీసుకోబడలేదు. మ్యునిసిపాలిటీ ఏమీ ప్రత్యేకముగా ఆదుపర్రులను నిర్వహించలేదు. నూతనపు గృహం కొలవాల్సిన ఆరోగ్యశాఖాధికారి చేసిన సలహాను గూర్చి ఏ విధమైన ఆలోచనా చేసినట్లు కనబడలేదు. ప్రజల ఆరోగ్యశాస్త్రాన్ననుసరించి పాయిఖానాలను పరిశుభ్రగా బాగుచేయించడం, వ్యక్తుల వొళ్లలోని పాయిఖానాలను ఉంచవలసినట్లుగా అమలు పరచడమూ బకాయిలోనే పడింది. మరణాల సంఖ్య 654 నుంచి ఈ సాలున 756 దాకా పెరిగింది. మశూచికంవల్ల నిరుడు 10 మంది పోతే యీ యేడు 43 గురు చనిపోయారు. బాలబాలికలకు తగినన్ని పాఠశాలలు లేవు. రోడ్ల పక్క స్థలాలు ఎక్కడ చూచినా బట్టలు నిలిచే స్థలాలుగా ఉపయోగిస్తున్నారు. ప్రత్యేక స్థలాన్ని త్వరలో ఏర్పాటు చేయాలి. మ్యునిసిపాలిటీ ఆర్థిక విషయాలు చక్కగానే ఉన్నవి.

సానుభూతి

ప్రొద్దుటూరు వాస్తవ్యులు కీ॥ శ్రీ॥ కొప్పరపు సుబ్బయ్యశ్రేష్ఠిగారి మృతికి చింతిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ సంతాపపు ఆర్యవైశ్య యువజన సంఘంవారు ఎన్. సుబ్బరాయ గుప్తగారి అధ్యక్షతను జరిగిన సభలోనూ, మార్కాపురం ఆర్యవైశ్య యువజన సంఘ సభలోనూ, గుంటూరు ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభలోనూ, గుంటూరు వస్త్ర వ్యాపారుల సంఘ సభలోనూ, కర్నూలులో బి. వి. కేసారెడ్డిగారి అధ్యక్షతను జరిగిన సభలోనూ, కర్నూలు ఆర్యవైశ్యసంఘంవారు కె. అచ్చయ్య సెట్టిగారి అధ్యక్షతను జరిపిన సభలోనూ, హిందూపురంలో కన్యాపరమేశ్వరీ దేవాలయంలో పౌరవైశ్యులు జరిపిన సభలోనూ, తెనాలిలో కొమ్మూరి కాశీవిశ్వనాథంగారి అధ్యక్షతను జరిగిన పౌరవైశ్య సభలోనూ, మదనపల్లిలో సుబ్బరాయశ్రేష్ఠిగారి అధ్యక్షతను జరిగిన ఆర్యవైశ్యుల సభలోనూ, బెజవాడలో చుండూరి వెంకటరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన సభలోనూ రేపల్లెలో తడవర్తి రామమోహనరావుగారధ్యక్షతన జరిగినసభలోనూ తీర్మానించబడెను. కడపనుంచి ఏ. కే. మునిగారూ, గుంటూరు నుంచి త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్తగారు సానుభూతిని తెలిపారు. కర్నూలు, రాజంపేట, రేపల్లె హిందూపురాల్లో అంగళ్లుమూశారు.



ధరల తగ్గింపు

యెక్సుపెల్లర్ విడిభాగాల ధరలు చాలతగ్గింపబడినవి. అసలు చిక్కిడై మండ్ యెక్సుపెల్లర్ భాగాలు బెజవాడలో అమ్మకమునకు సిద్ధముగా వున్నవి.

ప్రెస్సింగ్ వరం ధరలు.
3¾ — రు. 30 2½ — రు. 25
కోర్ — రు. 65

సోల్ ఏజంట్లు
కె. యల్. నరసింహారావు
అండ్ సన్సు, బెజవాడ.

SONAL సోనాల్

గజ్జి, పక్కులు, యెగ్జిమ, మొటిమలు తదితర చర్మవ్యాధులకు బాగాపనిచేయును.

ఏజంట్లు
T. N. C. NAGALINGAM PILLAI & SONS,
CHEMISTS, MADURA.

BIO-SARASA బయోసరస | రక్తమును శుద్ధిపరచు టానిక్.

70 యేండ్లకు పైగా

'ఓరియంటల్' అసంఖ్యాకమైన గృహములకు, కుటుంబములకు, శాంతి, భద్రత చేకూర్చినది. 1944 లోనే 87,398 మంది పాలసీ హోల్డర్లకు బాబాపు

రు. 22,00,00,000

వరకు రక్షణ యివ్వబడినది.

నిధి రు. 36¾ కోట్లకు పైగా

మీ జీవితమేమా సంబంధమయిన అవసరము లన్నిటికి మాతో సంప్రదించిన మిక్కిలి లాభదాయకముగా నుండును.

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కం॥ లి॥

ఇండియాలో స్థాపితము 1874. హెడ్ఆఫీసు : బొంబాయి.

బ్రాంచి ఆఫీసులు :
"ఓరియంటల్ బిల్డింగ్సు" అడ్మినియన్ వీధి, జి. టి., మదరాసు.
"లక్ష్మీ నిలయం" మెయిన్ రోడు, విశాఖపట్టణము.

ప్రపంచభద్రతామండలి

ఇండియాకుస్థానం ఉండాలి

సర్ యస్. రాధాకృష్ణన్ ఉపన్యాసము

బనారసు, అక్టోబరు 12: "అన్ని జాతులవారికిన్నీ న్యాయము కలగడానికిన్నీ ప్రతిమానవుడూ స్వాతంత్ర్యము అనుభవించేటందుకున్నూ ప్రపంచములో ఉన్న రాజ్యాంగవేత్తలందరున్నూ పూనుకొని యీ కార్యాలను నిర్వహించడానికి స్థిరమయిన సంస్థను ఏర్పాటుచేయవలెను," అని సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు చెప్పినారు.

ఈ మాటిరిగా జరుగకపోయినట్లయితే ప్రపంచానికి మరొక సంగ్రామము తప్పదు అనిన్నీ రాధాకృష్ణన్ గారు అన్నారు. ఆయన లాహోరు విద్యార్థుల సమావేశములో ఉపన్యసిస్తూ యింకా ఈ విధముగా చెప్పినారు.

"యుద్ధము జరుగుచూ ఉన్నంతకాలమున్నూ స్వాతంత్ర్య లక్ష్యాలను గురించిన్నీ బలహీనములగా ఉన్న దేశాల స్వాతంత్ర్యాన్ని గురించిన్నీ ప్రశంసించినారు. యుద్ధము అయిపోగానే అవన్నీ వెనకపట్టినవి. స్వార్థపరాయణనీతి తిరిగి ప్రబలము అయింది.

పూర్వపు లీగు ఆఫ్ నేషన్సువారికన్నా మిత్రరాజ్యాల వారి సంఘము బాగున్నదనుకొంటున్నారు. పూర్వపు లీగు ఆఫ్ నేషన్సువారు అమెరికా రష్యాలను చేర్చుకోలేదు. ఈ నాటి యునైటెడ్ నేషన్సువారి చార్టరుప్రకారము జపాను జర్మనీలకు స్థానములేదు.

యుద్ధానికిపూర్వము ఇంగ్లాండు ఫ్రాంసు దేశాలవారు సంపూర్ణాధికారముతో రాజనీతిని తప్పుదారిన పట్టించినారు. నియంతలను వారే గుర్రమెక్కించినారు. స్వాధీనమే నిచ్చినారు. విజయులుగాఉన్న బ్రిటిషువారూ ఫ్రెంచివారూ రాజకీయాలలో అవలంబించిన అపమార్గమునుంచే అక్షరాజ్యాలవారు రెండోయుద్ధానికి తలపడినారు.

రెక్కలబాంబు ప్రయోగాన్ని నిరసించినారు. గుడ్డిగా నాశముచేయదలచుకొన్నారనిన్నీ పోరాడేవారెవరో పోరాడని వారెవరో తెలుసుకోకుండా సర్వనాశము తలపెట్టినారని నిందించినారు. ఈ విధముగా నిందించిన నాగరకజాతివారు ఆటంబాంబును ప్రయోగించినారు.

జర్మనీవారికిగానీ జపాను వారికిగానీ ఆటంబాంబు తయారుచేయడము తెలిసి ఉండి వారు ఆటంబాంబులను తయారుచేసి ఉన్నట్లయితే తక్షణం ప్రయోగించి ఉండేవారని చర్చిల్ అన్నాడు. ఈ విధముగా అనవసరమువల్ల మిత్రరాజ్యాలవారు అక్షరాజ్యాల వారి కన్న యోగ్యులు కారని తేలుతున్నది. వీరి నీతి వారికన్నా గొప్పది కాదు.

బలవత్తర శక్తి సంపన్నులయిన జర్మనీ వారినీ జపానువారినీ అడవిలో వదిలిపెట్టినట్లు వదలి వేయడము చాలా తెలివి తక్కువ. వారు పగతీర్చుకొనే ప్రయత్నాలు చేయక తప్పదు.

ప్రపంచభద్రతామండలిలో శాశ్వతముగానయినా తాత్కాలికముగానయినా ఇండియాకు చైనా, ఫ్రాంసుల మాదిరిగా స్థానము ఉండవలెను.

గర్మకర్తృత్వము అనేది పూర్వపు సామ్రాజ్యాలవారివిషయములో అబద్ధము. డచ్ ఇస్టుండీస్‌లోనూ ఇండోచైనాలోనూ బర్మా సిలోనులలోనూ జరుగుతున్న దానిని బట్టి చూస్తే సామ్రాజ్యవాంఛ పోయి నట్టులేదు. ఇదివరకు ఉన్న దేశాలనన్నిటినీ తమ కిందనే అట్టి పెట్టుకోదలచుకొన్నారు. విజయ ప్రాప్తికోసము చెప్పినమాటలన్నీ దుమ్ముకలసి పోయినవి.

అస్వతంత్ర దేశాలు అక్షరాజ్యాలవారివి అయినా మరొకరివి అయినా స్వతంత్ర దేశాలు కావలెను. ఆ దేశాలవారికి ఏదయినా సాయము అవసరమయితే మిత్రరాజ్యాలవారందరు సాయముచేయవలెనుకాని ఆయా రాజ్యాలవలన రాజ్యశాఖవారు మాత్రము కారు. మూడు పెద్దరాజ్యాల వారికన్నీ ఏ విధమైన సంఘర్షణలేకుండా ఉండవలెననేట్లయితే ఈ విధముగా చేయవలెను.

రాజకీయపత్రలందరున్నూ ఏకీభవించి అన్ని దేశాలవారికన్ను న్యాయమూ స్వాతంత్ర్యము లభ్యమయ్యేట్లు చేయకపోయేట్లయితే మరొకయుద్ధము తప్పదు."

సర్ యస్. రాధాకృష్ణన్ గారు ఇక్కడనుంచి కరాచిబయలు దేరివెళ్లిపోయినారు. వీరు డిసెంబరులో ఇంగ్లాండుకు బయలు దేరిజనవరిలో అక్కడ చేరి ఆయన అదివరకు మాదిరిగా ఆక్సఫర్డు యూనివర్సిటీలో అధ్యాపకత్వము వహిస్తారు. అక్కడ ఆరుమాసాలు ఉంటారు.

అగ్నిదాహం

చీపురుపల్లి తాలూకా బొబ్బిలిపురంలో ఈ 8 న దాదాపు 500 ల నిరు పేదలయిన్లు కాలిపోయినవి. పదివేల నష్టం అయింది. దాదాపు 1 లక్ష నష్టం అని అనుకుంటున్నారు.

"బయట విఫలమయినందునే కాంగ్రెసులో తిరిగి చేరితిని"

రాజగోపాలాచారిగారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 14: సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంకాలం ట్రిప్లికేనులో జరిగిన బహిరంగసభయందు ఉపన్యసించుచు, తనకు తోచిన ప్రకారం ప్రచారం చేయుటకే కాంగ్రెసు విడచితినని యు, బయటనుండి చేసిన పని విఫలమయినందున తిరిగి కాంగ్రెసులో చేరితిననియు చెప్పిరి. కాంగ్రెసులో ఏపని నిచ్చినా చేస్తాను, చీపురుయిచ్చి తుడవమంటే తుడుస్తానని రి. మంత్రిపని యిస్తే హరిజన ఆలయ ప్రవేశానికి పాటుబడతానని రి.

డా॥ పి. సుబ్బరాయనుగారు సభాధ్యక్షతవహించి, 'రాజగోపాలాచారిగారు న్యాయవాదవృత్తి వదలినప్పటి నుండి చేసిన త్యాగంగూర్చి ప్రశంసాపూర్వకంగా తెలిపి, వారు బుల్లబాయి దేశాయిగారితో కలసి చేసిన కృషి ఫలితమే వావెలు సూచన లని రి. మౌతీలాలు నెహ్రూవలె శాసనసభలద్వారా స్వాతంత్ర్యానికి పాటుబడిరనిరి.

సి. రాజగోపాలాచారిగారు, మౌలానా అజదుగారు తనను కాంగ్రెసులో చేర్చుకొనుటే గాక, ఆ విషయం రాష్ట్రసంఘ కార్యదర్శికి వ్రాత మూలకం తెలియజేసిన విమ్మట, ప్రతికూల వారులు తనకు ఏ పని యివ్వడమా అనే విషయం వివాదపడు చున్నారు. "చీపురు యిచ్చి, ఊడ్వమనండి - వూడుస్తాను."

"నేను కాంగ్రెసు నియమాలకు విరుద్ధముగా ప్రవర్తించి నంటారు. కాంగ్రెసు నియమాలెరింగి, నే చేసేపని అందుకు విరుద్ధముగా నుంటుందనే కాంగ్రెసులో నుండి రాజీనామా నిస్తిని. కాంగ్రెసులో వుండి పాకిస్తాను కొరకు వాదిస్తే, కాంగ్రెసు హోదాకు చెడుగుకలుగును. కాని బయట నుండి చేసిన పని విఫలమయిందని తెలిసేక, తిరిగి కాంగ్రెసులో చేరుటకు ఏమి ఆటంక ముండును? కాని నే చేసినపని పూర్తిగ విఫలంకాలేదు. గాంధిగారే ఆ విధానం అంగీకరించిరి. దీన్నాగారు భీష్మించుకొంటట్టి గాంధి, నేను జరిపిన రాయబారాలు విఫలమయినవి. గాంధిమహాత్ముడు 1919 లో కిలాఫతు ఉద్యమమునందు ముస్లిములతో చేయికలపలేదా. ఇపుడు మాత్రం గాంధి ముస్లిములతో రాయబారాలు జరుపలేదా ఒక పని గాంధిగారు చేస్తే రైటు, నేను చేస్తే తప్పు అనునా? గాంధిగారిని అదే కారణమున పొమ్మనగలరా గాంధిగారిచేత పనిచేయించుకోడంలేదా అట్లే నాచేతనూ పనిచేయించుకోండి. శాసనసభలలో చేరరాదని పదేండ్లన్నారు. తరువాత అందు చేరలేదా, మంత్రిపనులు పుచ్చుకోలేదా. మంత్రిపని సేవచేయుటకవకాశమేగాని, అనుభవించే సుఖమేమీ లేదు.

"ఇంతకు ముస్లిములీగుతో యిపుడు కాకున్న, ఎన్నికల తరువాతనైనా రాజీకి రాక తప్పదు. ముస్లిములకు బలమధికం చేసేనని కొందరందురు. వారును మన సోదరులే. సోదరులను బలవంతులుగా చేయడంవల్ల మన దేశానికి మేలే గాని కీడులేదు.

"అనవసరమయిన వివాదాలు యింకను కొనసాగించినచో, సత్పరిపాలనకు పేరు పడిన మన రాష్ట్రానికి పేరు పడిపోవును. కాంగ్రెసులో గౌరవంతగ్గును. హరిజనోద్యమం, మద్యనిషేధంగూర్చి నే చేసిన పనికి కొందరు పెద్దార్థాలుకల్పిస్తున్నారు. దేవాలయాల తలుపులను ఎవరేనా హరిజనులకు తెరుస్తే ప్రజ బూరుకుంటారా? నాకే మంత్రిపని యివ్వండి. అపుడు తెరిపించుటే ప్రజ లంగీకరించగలరు. అదివరకు చేసిన పని జ్ఞాపకముంచుకొని, సంతృప్తి చెందరు." అని రాజగోపాలాచారిగారు నుడివిరి.

సభలో ఎస్. గణేశనుగారు రాజాజి చర్యలను ఖండించుచు అచ్చువేయించిన కరపత్రములను విరివిగా పంచిపెట్టుటచే, వాటికి సమాధానంగా రాజాజీ పై విషయములు తెలిపిరి.

అధ్యక్షుని ముగింపు ఉపన్యాసంతో సభ ముగిసెను.

తమిళనాడు పార్లమెంటరీ బోర్డు

కేంద్రశాసనసభకు తమిళనాడునుండి గల 5 స్థానములకు 20 మంది కాంగ్రెసు అభ్యర్థులు దరఖాస్తులు పెట్టిరని తెలియుచున్నది. కె. కామరాజునాడారు వారి అధ్యక్షతను తమిళనాడు పార్లమెంటరీ బోర్డువారు శనివారం సమావేశమై వాటిని విచారించిరి. అది సోమవారములందు గూడ సమావేశమయి, అభ్యర్థులను ఎంచెదరని తెలియుచున్నది.

ఎఱ్ఱాప్రగడ మహాకవి

[శ్రీ కోన వెంకటరాయశర్మ]

ఇమ్మహాకవి ప్రోలయవేమ నాస్థాన కవి. తొట్టదొల్త నితడు ప్రోలయ వేమునితమ్ముడగు 'మల్ల నమూపతి' యొద్ద సచివాగ్రణిగను, ఆస్థానకవిగను, — నుండెను. ఇక్కవితెల్లజుని దయన్న యను 'మల్ల రథినీధవు'న కొసంగెను.

పదునాలవ శతాబ్దారంభమున లోకవిశ్రుతమగు నోరుగల్లు సామ్రాజ్య మస్తమించిన పిదప గొండపీటి పాలకుడగు ప్రోలయ వేమారెడ్డి యను సరదారుడు స్వతంత్రుడయి యీదుర్గమును వినిర్మించి చుట్టుపట్టుల నున్న 'యనేక సామంత రాజ్యముల జయించి యొక ప్రత్యేక రాజ్యమును నెలకొలిపెను. అంతియకాక ధాన్యవాటి, కొండపల్లి, కొండవీడు లోనున్న స్థళముల జానీతి దుర్గముల గట్టించి తనచుట్టూలనయ్యై దుర్గముల నియమించి యర్థి ప్రత్యర్థి సోమాద్రి దానినిరత, నిత్య పరిపాలిత సత్యప్రజ్ఞా చతుర్విధోపాయ ప్రభృతి బిరుదాలంకృతుండయి కౌశ్యపగోత్రుండును నాలుగువేల నియోగి బ్రాహ్మణుండును నగు రామాప్రెగ్గడ మొదలగు బుద్ధిమదగ్రగణ్యులు సచివోత్తములయి కొలువ, గొమారువనపోతారెడ్డి యు, దమ్ములన్నారెడ్డి మల్లారెడ్డిలోనగు నవక్ర పరాక్రమోపేతులు సేనానులై సేవింప, జితశాత్రవుండయి పెక్కుదేశంబుల గబళించి క్రీ. శ. 1324 మొదలు క్రీ. శ. 1350 వఱకు బ్రజానురంజనముగ బరిపాలన మొనర్చెను.

అంతియకాక వివిధరీతులదానధర్మముల జేసి ప్రజల యభ్యుదయపరంపరాభివృద్ధికయి పంటచెఱువుల, బావుల, ద్రవ్యించి సుప్రసిద్ధ పుణ్యస్థళంబులని పేర్వడసిన శ్రీశైలమునకును అహోబల పర్వతమునకును సోపానముల గట్టించి తైర్థిక జనుల కత్యంత మహోపకార మొనర్చెను.

ఇంతతో జనసోక 'ప్రబంధ పరమేశ్వరా' ద్యుత్తమ బిరుదంబులంబడసి కవిత్రయమున నొకరుం డయి విలసిల్లిన యెఱ్ఱాప్రెగ్గడ మహాకవిని దన యాస్థానమున నుంచికొని రామాయణ హరిపంశేముల రచియింపించి కృతినందినాడు.

"ప్రజ్ఞా పవిత్రుం డాపస్తంబ సూత్రుండు
త్రివర్గనిరతుం డూర్జిత చరిత్రుం
డను బొల్లనకుం బ్రోలమాంబకుం బుత్త్రుండు
వెలనాఁటి చోడుని వలన మిరుల
మన్నఁగన్న భీమనమంత్రి పౌత్త్రుండు
ప్రేంకమాంబా మనఃప్రియుండు పోత
మాంబికా విభు సూరనార్యు మజ్జనకుని
బొల్లధీనిధికిని బ్రోలనకును
జన్మనకు ననుజన్మునిఁ గన్నతండ్రి
వేఁగినాటఁ గరాపర్తి వృత్తిమంతుఁ
డనఘుఁ డెఱపోతనూరి కంసారిచరణ
కమల మధుకరపతి సారవిమల యశుఁడు.

అను నృసింహపురాణవచనముం బట్టి భీమనకు బొల్లన, ప్రోలన, జన్మన, సూరనలును, సూరనకు మన ప్రబంధపరమేశ్వరుఁడును,-జనియించిరని విదితము కాఁగలదు.

"ఉన్నత సంస్కృతాది చతు
రోక్తి పదంబుల గావ్యకర్తనై
యెన్నికమై బ్రబంధ పర
మేకు డనంగ నరణ్యపర్వశే
షోన్నయ మంత్రభాష సుజ
నోత్సవ మొప్పగ నిర్వహించి తా
నన్నియభట్ట తిక్కకవి
నాగుల కెక్కిన భక్తిపెంపునన్"

"గిరిశ పదభక్తి రసత
త్పరభావము కలిమి శంభుదాసు డనంగా
బరగిన గోవింద సుతా
దర సంభృతసామనస్య ధన్యుడ వెందున్"

అను నృసింహపురాణ మందలి సద్యముల వలన నితనికి "ప్రబంధ పరమేశ్వర, శంభుదాస" బిరుదములు లభించిన కారణము లవగతము కాగలవు. ప్రోలయ వేమారెడ్డి 'హరి వంశము' ధనకు గృతి యిమ్మని చెప్పుచు,

"నాతమ్ముండు ఘనుండు మల్ల రథినీ
నాథుండు నిన్నాతత
శ్రీతోడన్ సముపేతు జేసి యెలమిం
జేపట్టి మా కిచ్చుటం
జేతోమోద మెలర్ప రామకథ ము
జ్జృంభించి యత్యుత్తమ
ఖ్యాతిం బొందితి నింకనుం డనియనే
గావ్యామృతా స్వాదనన్."

అని స్పష్టీకరించుటచే నిమ్మహాకవి భారతారణ్య పర్వశేషమును రామాయణమును, హరివంశమును, నృసింహపురాణమును, రచియించెనని యూహింపనగుచున్నది.

'విప్రనారాయణ చరిత్ర'ను రచించిన చెదలవాడ మల్లన

"ప్రతిభతో నారణ్యపర్వశేషముఁ జెప్పెఁ
గవులకుఁ జెవుల పండువులు గాఁగ
వల్మీకభవు నచోనైఖరి రామాయ
ణంబు నాంధ్రప్రబంధంబుఁ జేసె
నారసింహుని పురాణమొనర్చె హరి నెఱ్ఱి
నన్న నెన్నఁడు సూచినాఁడ వనఁగ
దురితహరుఁ బ్రబంధ పరమేశ్వరునిఁ జెద
వ్వాడ నిలయు నాదు వంశకర్త

ధన్యయూర్తి శంభుదాసు సిద్ధాప్రెగ్గ
డెను నుతింప బ్రహ్మకును దరంబె?"

అని విప్రనారాయణ చరిత్ర ప్రథమాశ్వాసమున వ్రాసికొని యుండుటచే నిక్కవిశిరోమణి ఒంగోలు తాలూకా యందలి 'చదలవాడ' కాపురస్థుం డని విదితమగుచున్నది.

"ఆదరణీయ సారవిభ
ధార్థగతి స్ఫురణంబుఁ గల్గి య
ష్టాదశ పర్వ నిర్వహణ
సంభృతమై చెలఁగొందియుండ సం
వాదిఁ దొడంగె మూఁడు కృతు
లాంధ్రకవిత్వ విశారదుండు వి
ద్యోదయితుం డనన్నెచ్చె మహీ
తాస్థుండు నన్నియభట్టు దక్షతన్."

అని కవిబ్రహ్మ తిక్కన తన 'విరాట పర్వము' నందును,

"సారకథా సుధారస మ
జస్రము నాగళ పూరితంబుఁ గా
నారఁగఁ గ్రోలుచు సజ్జనులు
హర్షరసాంబుధి దేలునట్లుఁ గా
భారత సంహిత న్మనుద్రి
పర్వము లెన్వఁడొనర్చె నట్టి వి
ద్యారమణీయు నాంధ్ర కవి
తా నగు నన్నియభట్టుఁ గొల్చెదన్."

అని మారనకవి తన 'మార్కండేయ పురాణము' నందును,

"ఆదిని శబ్దశాసన మ
హాకవి చెప్పిన భారతంబులో
నేది వచింపఁగాఁ బడియె
నెందును దానిని కాని సూత్ర సం
పాదన లేమిచేఁ దెలుఁగుఁ
బల్కు మఱొక్కటి కూర్చి చెప్పఁగా
రాదని దాక్షవాటికవి
రాక్షసుఁడే నియమంబుఁ జేసినన్."

"ఆ మూఁడు పర్వములలో
నా మాన్యుఁడు నుడువు తెనుఁగు లరసి
కొని కృతుల్,
తాము రచించిరి తిక్కసు
ధీమణి మొదలైన తొంటి తెలుఁగు
కవీంద్రుల్."

అని లాక్షణికుడగు కాకు నూర్యప్పకవియు,- జెప్పుటవలన నిమ్మహాకవి నన్నియభట్టారకుడు వ్రాసి విడచిపుచ్చిన వనపర్వమును గ్రమదష్ట భాగములను మాత్రమే పూరించెనని కొందఱు వాకొనుట వింతలలో వింతయనక తప్పదు.

అరణ్యపర్వ శేషమును బూరించుట వలననే తనకుఁ 'బ్రబంధ పరమేశ్వర' బిరుదము లభియించినదని యిక్కవి మత్తేభము తన 'నారసింహ పురాణము'న వ్రాసికొని యుండుటను గమనించినచో నిట్టి విపరీత యుండుటకు గమనించినచో నిట్టి విపరీత

మందుపెట్టి చోరీ

రు 9 వేల దొంగతనము

చీరాల, అక్టోబరు 9: అద్దంకి సమీపం పంగులూరి గ్రామ కౌసరస్తుడు పంగులూరి రామకృష్ణయ్యగారు నిన్న ప్రమాదకరిగా ఇక్కడి ఆస్పత్రిలో చేర్చబడి చికిత్స పొందుచున్నారు. పోలీసువారు కేసు నమోదు చేసిన వాఱ్ఱాలమును బట్టి యీతడు పొగాకు బేరాలికి రు 9000 లు తీసికొని దస్తుబాడుగ్రామం వెళ్లి అక్కడి బ్రోకరు ఇంట్లో ముకాం చేయగా బ్రోకరు కాఫీ ఇచ్చెననిన్నీ అది తాగగానే రామకృష్ణయ్యగారు స్పృహతప్పి పడిపోయినారనిన్నీ, జేబులోనున్న రు 9000 మనిషిపోయిందనిన్నీ తెలుస్తున్నది. పోలీసువారు కేసు రిజిస్టరుచేసి వాకబుచేస్తున్నారు.

వస్త్రాధికారి కేసు

చిత్తూరు డెప్యూటీ, మేజిస్ట్రేటు కోర్టులో విచారించబడుతున్న మాజీ వస్త్రాధికారి కేసులో ప్రాసిక్యూషను సాక్షుల అడగం క్రాసు పరీక్ష జరిగి అక్టోబరు 17 కు వాయిదా పడినది.

కృతిసమర్పణ

కాకినాడ, అక్టోబరు 11: పి. ఆర్. కాలేజులో లక్కరాజు సుబ్బరావుగారి అధ్యక్షతన పనుపులేటి బాపిరాజుగారు యేర్పాటుచేసిన సభలో కోటమర్తి చిన రఘుపతిరావుగారు తాముర చించిన జాతీయనాయకులు అనే గ్రంథమును బులుసు సాంబమూర్తిగారికి కృతిసమర్పణ కావించారు. ప్రార్థన, ఉపన్యాసాలు అయిన తర్వాత, గ్రంథస్థవిషయం తెలియకనే రచయితలయందుగల వాత్సల్యమును బట్టి కృతి స్వీకరించామని సాంబమూర్తిగారు చెప్పారు. అధ్యక్షుడు సుబ్బరావుగారు 1946 ఏప్రిల్‌లో కాంగ్రెసు సభను కాకినాడలో జరిపించమని సాంబమూర్తిగారికి సలహా చెప్పారు. పులవర్తి భీమలింగంగారి వందన వాచకంతో సభ ముగిసినది.

వాదనలకు దావుండకేరదని చెప్పవచ్చును.

ఇప్పుడు మక్కువుల బట్టి యెఱ్ఱాప్రగ్గడ మహాకవి సూరనామాత్య పోతమాంబికా గర్భశుక్తి ముక్తాఫలం బనియు, శ్రీవత్స గోత్ర ఆపస్తంబ సూత్రుండనియు, శ్రీమచ్ఛంకరయతి శిష్యచూడామణి యనియు, "శంభుదాస—ప్రబంధ పరమేశ్వ" రాది బిరుద విభ్రాజితుం డనియు, రామాయణ—హరివంశేములను గ్రంథములను బ్రోలయ వేమునకు గృతి యొసంగెననియు నృసింహ పురాణమును దెలిగించి యహోబలస్వామికి సమర్పించెననియు, వనపర్వశేషమును నన్నియభట్టారక మహాపాధ్యాయుని శైలిం బలె బూరించెననియు, నన్నియ తిక్కకవిబ్రాహ్మలయ నంతర మీతడే యాంధ్ర కవిశేఖరులకు బ్రామాణికుం డనియు, ఒంగోలు తాలూకా యందలి 'చెదలువాడ' కాపురస్థుడనియు దెలియనగుచున్నది.

ప్యాసింగ్ షో సిగరెట్లు శ్రేష్ఠమైన టానిక్. అలసిన నరములను నేదదీర్చి ఆరోగ్యమును చక్కబరచును. అవి వాడితే పొగపీల్చే ఆనందం అధికంగా అనుభవించెదరు.

ప్యాసింగ్ షో



10 సిగరెట్లు 3 అ.

శ్రేష్ఠమైన రకము ఆకు, ఆధునిక మైన యంత్రములు, పొగాకును కలుపుటలో నిపుణులైనవారి ప్రతిభ, పరిశుభ్రమైన ఆరోగ్యపద్ధతిలో తయారు, యివన్నీ కలిసి ప్యాసింగ్ షో సిగరెట్లు కాల్చేవారికి ఆనందం సంతృప్తి కలిగించుటకు కారణభూత మగుచున్నవి.

PS/84



జిలెట్ బ్లేడ్లు
బ్లూ జిలెట్ బ్లేడులు
5 బ్లేడుల ప్యాకెటు రు 1/-
"స్టాండర్డు" జిలెట్
12 బ్లేడుల ప్యాకెటు రు 1/8

క్షౌరపద్ధతిలో నిజమైన పరీక్ష యేమిటంటే, శుభ్రంగాను నిర్దుష్టంగాను, నున్నగాను క్షౌరంచేయుట. జిలెట్ యీ పరీక్షలో బాగా ప్యాసవుతుంది కనుకనే ప్రపంచమంతటా లక్షల కొలదిప్రజలు దీనినే వాడుతుంటారు.

తయారింపు యింకను మితంగానేవున్నది. కాబట్టి మీకు దొరికే జిలెట్ బ్లేడ్లను జాగ్రత్తగా వాడుకోండి. అవి శ్రేష్ఠమైనవి!

Gillette

మతసామరస్యమునకై
అంకిత మియ్యబడినది

ఒక మతము సత్యంగా వుంటే తదితర మతములన్నియు సత్యంగా వుండావి

ఈస్టర్ రెమిడీస్ (బెంగాల్)

శుద్ధమైన ఆయుర్వేదౌషధములు తయారు చేయువారు.

కలకత్తా ఆఫీసు:
143, బి. కే. మాయిట్రారోడ్.
బార్నగోర్, 24 పరగణాలు,

మద్రాసు సెంటర్:
17-సి, బ్రాడ్వే, జి. టి.
మదరాసు.

డెల్టా యేజంట్లు:—మెసర్సు వి. ఎస్. స్వామి అండ్ సన్సు, పాలకొల్లు.
నెల్లూరు యేజంటు:—సి. వి. రమణరావుగారు ట్రంకురోడు, నెల్లూరు.

AAA 290

దారుణ వృద్ధిపొందు ధరల నరికట్టుము



వృథా ఖర్చుచేయుక్రమము

భవిష్యత్తునకై ఇప్పుడే నిలువచేయుము

నెలకి పెట్టుబడి మార్గములలో ప్రకటింపైనవి: ఇన్‌హ్యూరెన్సు, కోఆపరేటివ్ సొసైటీలు, సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు, పోస్టు ఆఫీసు సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు,—అన్నిటికన్నా మంచిది—ఇనకమ్ సేవింగ్సు సర్టిఫికేట్లు. మరియు ప్రభుత్వపు బుకాలు.

ఇండియా గవర్నమెంటు పోస్టాఫీసు సేవింగ్సు డిపార్ట్‌మెంటుతో ప్రచురించబడినది.

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికినంటిందిన మరి యేజబ్బయినగాని పోగొట్టును. ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివాడుస్వచ్ఛముగా విందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను. జ్వరముబలగనాని, నరములబలహీనతబలగనాగాని గొంతుననబలగనాగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, వైనాబజారురోడ్డు, మద్రాసు.

ఈసారి కాంగ్రెస్ జమీందారీలను తొలగిస్తుంది

ఈ ఎన్నికలలో జయం చాలా ముఖ్యము

ప్రకాశంగారి ప్రబోధము

కాళహస్తి, అక్టోబర్ 10: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు టంగుటూరు ప్రకాశంగారు అనంతశయనం, నగరి వరదాచారిగారలతోటి నిన్న సాయంత్రం మిక్కడకు తిరుపతినుండి వచ్చినపుడు పట్నం కాంగ్రెసు సంఘము సంఘముపరముగను, లీడిపనివారలు, నేతపనివారల తరఫునను సన్మానపత్రములు సమర్పించబడెను.

నేనిప్పటికి 12 జిల్లాలు పర్యటన చేశాను. ఆంధ్రుల జేశాభిమానం కొనియాడదగినదని ప్రకాశంగారు ఉపన్యాసంలో చెప్పారు. దేశస్వాతంత్ర్య ప్రతిబంధకములైన పార్టీల ద్రోహప్రచారానికి మోసపోవద్దు. ఎన్నికలలో కాంగ్రెసుకే ఓటు చేయండి. ఈ యెన్నిక జయము చాలా ముఖ్యమని ప్రకాశంగారు హెచ్చరికచేసినిచెప్పారు. కాటూరు రాఘవ రెడ్డిగారి వందనార్పణతో సభముగిసినది.

జమీందారీ బిల్లుగాథ

తిరుపతి, అక్టోబర్ 9: ఆంధ్ర కేసరి టంగుటూరు ప్రకాశం పంతులుగారు చిత్తూరునుండి వస్తూ దారిలో పూతలపట్టు పాకాల, చంద్రగిరి గ్రామాలలో ఉపన్యాసాలు చేసి నిన్న సాయంత్రం మిక్కడికి రాగా తిరుపతి పట్ను సరిహద్దులవద్ద స్థానిక కాంగ్రెసు ప్రముఖులను, విద్యార్థి కాంగ్రెసు వారును ఘనమైన స్వాగతంచేసి ఊరేగింపుతో సభాస్థలికి తోడ్కొని పోయారు. నగర కాంగ్రెసు సంఘ, విద్యార్థి కాంగ్రెసుల యాజమాన్యాన గాంధీజయంత్యుత్సవ సందర్భముగా కె. వరదాచార్యులవారి అధ్యక్షతన సభ జరిగినది. ప్రార్థనానంతరము యస్. యస్. వరదాచారి యం. అనంతశేషయనంగారలు ఉపన్యసించారు. స్వాగతపత్రాలు సమర్పించి, అభినందన పద్యాలు పాడిన తరువాత ప్రకాశంగారు ఉపన్యసిస్తూ కాంగ్రెసు చరిత్రను వరుసగా చెప్పారు. క్విట్ ఇండియా తీర్మానం విశదీకరించి కాంగ్రెసు మంత్రివర్గపు హయాములో రైతుల పేలుకై తలపెట్టిన ఘనులను వివరిస్తూ జమీందారీబిల్లు ఎల్లా అణచివేయబడిందీ చెప్పారు. మంత్రివర్గం మరి రెండు మాసాలుంటే ఆ బిల్లు కాస్తా శాసనమై రైతులు సంతోషించనట్టేది.

కాంగ్రెసునాయకులు జైళ్ళలో ఉన్నపుడు విద్యార్థి కాంగ్రెసువారు చేసిన కృషిని శ్లాఘించారు. పూర్ణస్వరాజ్యం కోసం ప్రజలందరూ కాంగ్రెసునే బలపరచి ఎన్నికలలో గెలిపించాలని ప్రకాశంగారు ప్రబోధించారు.

తిరుమల

ఈ ఉదయం ప్రకాశంగారు తిరుపతి వేంకటేశ్వర స్వామివారి దర్శనార్థమై తిరుమలకు వెళ్ళారు. అక్కడ దేవస్థానం కమిషనరు ఏ. జయరాం నాయుడుగారు వారికెదురువచ్చి దర్శనంఏర్పాటు చేశారు.

తిరుమల కాంగ్రెసు సంఘంవారు డా॥ రంగన్నగారి అధ్యక్షతన ఏర్పరచిన సభలో ప్రకాశంగారిని సత్కరించారు. తమకిచ్చిన కానుకరు 51 లను వారు కాంగ్రెసు సంఘానికి ఇచ్చివేశారు. తిరుపతి విద్యార్థి కాంగ్రెసు కార్యాలయమును, పవనమందిరమును ప్రారంభోత్సవంచేశారు. రాయలసీమ పత్రికా కార్యాలయంచూచి కాళహస్తికి వెళ్ళారు.

జమీందారీ పద్ధతిపోతుంది

చిత్తూరు, అక్టోబరు 8: శ్రీ ప్రకాశం పంతులుగారు నిన్న రాత్రి 9 గంటలకు ఇక్కడికి మదనపల్లినుంచి వచ్చారు. వచ్చే మార్గంలో కార్యక్రమం భారీగా ఉన్నందున సకాలానికి రాలేకపోయారు. వారు వచ్చేంతలో విన్నకోట వెంకటరత్నశర్మ, వెంకటసుబ్బయ్య, కె. వరదాచార్లు, ఎల్. సుందరరాజయ్యంగారలు ఉపన్యాసాలు చేశారు.

ప్రకాశంగారు రాగానే హిందీమండలి జిల్లాకాంగ్రెసుసంఘం మున్నగు సంస్థల తరఫున స్వాగతపత్రాలు సమర్పించారు.

ప్రకాశంగారు ఉపన్యసిస్తూ ఇంగ్లీషువారు తమంతట తామే స్వరాజ్యం యివ్వరన్నారు. బ్రిటిషువారిని లొంగదీయటం సులభసాధ్యముకాదు. కాంగ్రెస్ పాతికేళ్ళుగా ఎంతటి గాంధీప్రచారం చేస్తున్నా చాలినంత దేశభక్తి మనవారలకు లేదని ప్రకాశంగారు తెలిపారు.

క్విట్ ఇండియా తీర్మానము సంగతి ఇలా చెప్పారు. ఆ తీర్మాన కార్యక్రమమును అమలుకుతెచ్చే లోపలనే ప్రభుత్వంవారు అడ్డుపడగిలి అందరిని ఒకేదఫా జైళ్ళలోపెట్టారు. అంతతో ప్రజలలో అగ్నిజ్వాల చెలరేగినది. ప్రజలు నానా కష్టాలుపడ్డారు. ప్రాణాలిచ్చారు. అందుకల్లనే మనకిప్పుడు కొంచెం మంచిస్థితి వచ్చినది.

మీరందరూ ఏకాభిప్రాయంతో ఎన్నికలలో కాంగ్రెసునే గెలిపించి ఎదటిపక్షాలవారి డిపాజిట్లు పోగొట్టాలని ప్రకాశంగారు హెచ్చరించారు.

కాంగ్రెసువారు ఎన్నికలు గెలిచి రాజ్యానికి వచ్చినపుడు మొట్ట మొదలుగా జమీందారీ పద్ధతిని తొలగిస్తారని చెప్పి సంతులుగారు ముగించారు. ఇక్కడినుంచి తిరుపతికి వెళ్ళారు.

రాజ్యాంగ పరిషత్తుకు ఆరితేరినవారిని పంపాలి

టి. ప్రకాశంగారి హెచ్చరిక

మదనపల్లి, అక్టోబరు 8: "స్వరాజ్యం అంటే ఇంగ్లీషువాళ్ళు మన చేతిలో పెట్టి సంతోష పరచటానికి ఏ పండో పప్పువో వంటిది కాదు. ప్రజాశక్తిని కనబరచి వారి నుండి లాక్కునేది కాని మరేమీకాదు"ని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు టంగుటూరు ప్రకాశంగారు నిన్న నిక్కడ చిత్తూరుజిల్లా ఎన్నిక సంరంభమును టి. యస్. రామకృష్ణారెడ్డిగారి అధ్యక్షతను జరిగిన సభలో ఉపక్రమిస్తూ చెప్పారు.

ప్రకాశంగారు నిన్న మధ్యాహ్నము కడప నుంచి బస్సులో వచ్చారు. యం. వి. పాపన్నగుప్త, నూతి రాఘవకృష్ణయ్య, వెంకటకృష్ణయ్య, రామిరెడ్డి, టి. యస్. రామకృష్ణారెడ్డి ప్రభృతులు వారికి స్వాగతం చేశారు.

మధ్యాహ్నం 2-30 గంటలకు రామచంద్రా ఎలెక్ట్రిక్ హాలులో జరిగిన యీ సభకు జనం ఎక్కిడితొక్కిడిగా వచ్చారు. హాలంతా కిక్కిరిసిపోయింది.

ప్రకాశంగారు ఉపన్యాస క్రమంలో యింకా యిలా చెప్పారు. నేను సంచారం చేసిన 12 జిల్లాలలోను కాంగ్రెసంటే ప్రజలకున్న ఆదరాభిమానాలూ ఉత్సాహము నదరుగా కనిపించినవి. బ్రిటిష్‌వారిచ్చే ప్రసాదంకాదు స్వరాజ్యం. ప్రజాశక్తి వల్లవచ్చేది. మన ప్రజాశక్తిని బ్రిటిష్‌వారు గ్రహించారు.

వచ్చే ఎన్నికలు స్వరాజ్య స్థాపనకు మొదటిమెట్టు అందుకనే రాజ్యాంగ పరిషత్తుకు మంచి ఆరితేరిన వారిని పంపాలి.

కాంగ్రెసు మంత్రివర్గపు రోజుల్లో 1810 నాటి శిస్తులను రైతువారీ ప్రాంతాలలోను, 1802 శిస్తులను జమీందారీలలోను అమలుపెట్టడానికి నేను తెచ్చిన రెండు బిల్లులు ప్యాసు కాకపూర్వమే నాకు తెలియకుండానే రాజీనామా సిద్ధించింది. కొన్ని రాష్ట్రాలలో మంత్రివర్గాల గడువు పొడిగించుకుని అనుకున్న బిల్లులు చేసుకున్నారు కాని మన రాష్ట్రంలో అలా జరగనీయలేదు. ఈసారి ప్రజాప్రభుత్వ మునుపటి చిక్కులూ యిబ్బందులూ, తప్పిదాలూ తొలగించుకోవాలని ప్రకాశంగారు హెచ్చరించారు.

కడపలో సభ

కడప, అక్టోబరు 9: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు టంగుటూరు ప్రకాశంగారు 6 తేదీ సాయంత్రమిక్కడ కె. కోటిరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో ఉపన్యసిస్తూ ప్రజలు కాంగ్రెసుకే ఓటుచేసి స్వాతంత్ర్యోద్యమానికి తోడ్పడాలని హెచ్చరించారు. సభలో నూట పదార్లు వసూలుచేసి పంతులుగారికి సమర్పించగా ఆద్రవ్యమును జిల్లా కాంగ్రెసు సంఘమునకు ఇచ్చివేశారు. కాంగ్రెసు సేవకులతో ముచ్చటించినమీదట మదనపల్లెకు వెళ్ళారు.

కర్నూలు జిల్లాలో

కర్నూలుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు పిడతల రంగారెడ్డిగారు, సంయుక్త కార్యదర్శి ఆర్. కె. రామలింగారెడ్డిగారు, ఇలా తెలుపుచున్నారు: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు టంగుటూరు ప్రకాశంగారు ఈజిల్లాలో అక్టోబర్ 1-5 తేదీలలో సంచారం చేసి 20 బహిరంగ సభలలో ఉపన్యసించారు. 60 వేల మంది ప్రజలు వారి సందేశం విన్నారు. ప్రజలు అపూర్వ ఉత్సాహము కనబరచినారు.

సవరణ

ఆంధ్రపత్రిక సెప్టెంబరు 21 తేదీ సంచిక 5-వ పేజీలో "1942 ఆగస్టు, అక్టోబరు: ఆంధ్రదేశములో 3 నెలల సంఘటనలు" అన్న శీర్షికన 6 వ కాలంలో "ఆగస్టు 31 వ తేదీన అరెస్టయి జైలుశిక్ష విధింపబడిన అద్దేపల్లి సత్యనారాయణ మూర్తిగారు కేంద్ర శాసనసభ్యుడు అనంతరం డిటెన్షన్‌లో యుండగా ప్రభుత్వానికి హామీ యిచ్చి విడుదలై రాజకీయములనుంచి విరమించుకున్నారు" అని ప్రచురింపబడినది. శ్రీ అద్దేపల్లి సత్యనారాయణగారు 1942 ఆగస్టు 30 న అరెస్టయినారు. డిటెన్యూగా తీసుకపోబడినారు గాని వారికి జైలుశిక్ష విధించబడలేదు. వారికి జైలులో జబ్బు చేసినందున అనారోగ్య హేతువుచే వదిలినారు గాని వారు హామీ యిచ్చి విడుదలై రాజకీయములనుంచి విరమించుకోలేదు. పొరపాటుగా ప్రచురించిన దానికి చింతిస్తున్నాము. (ఆం. ప. సం.)

రంగాగారి ప్రచారం

(6 వ పేజి తరువాయి)

అద్దంకి

రాత్రి 9 గంటలకు నర్రా వెంకట రంగంగారి అధ్యక్షతన పెద్దసభ జరిగింది. ఎన్నికలలో ప్రజలు కాంగ్రెసునే గెలిపించవలసినదిగా రంగాగారు ప్రబోధించారు.

చీమకుర్తి

9-వతేదీ ఉదయం చీమకుర్తి చేనేత సభకు రంగాగారు ప్రారంభోత్సవం చేశారు.

మైసంపాడు

కొత్తపల్లి శ్రీనివాసరావుగారి అధ్యక్షతన జరిగినసభలో రైతుకూలీ ప్రజారాజ్యమునుగురించి రంగాగారు ఉపన్యాసం చేయవలసినది.

టంగుటూరు

యన్. జి. రంగాగారు 7-వ తేదీన కందుల ఓబులరెడ్డి, బాచిన సుబ్బారావు ప్రభృతులతో ఇక్కడికి వచ్చినపుడు నల మోతు చెంచురామయ్య నాయుడుగారి అధ్యక్షతన సభజరిగినది. ఎన్నికలలో ప్రజల కర్తవ్యమును గురించి రంగాగారు మాట్లాడారు.

గురవారెడ్డి పాలెం

గుండ్లపల్లి ఆదినారాయణగారి అధ్యక్షతన 7 తేదీ సాయంత్రం సభ జరిగినది. హరిజనులు శ్రీ రంగాగారికి ఖద్దరుమాలలు వేసి సత్కరించారు. రైతు కాంగ్రెసువారు సన్మానపత్రం సమర్పించారు. రంగాగారు కాంగ్రెసు సందేశం వినిపించారు.

ఏడుగుండ్లపాడు

రంగాగారు 7 తేదీ వచ్చినపుడు పెద్ద ఊరేగింపుజరిగినది. ఒంగోలు తాలూకా రైతు కాంగ్రెసు మహాసభ కందుల ఓబులరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. గుండ్లపల్లి ఆదినారాయణగారు కాంగ్రెసు పతాక ప్రతిష్ఠచేశారు. శ్రీమతి ధనలక్ష్మమ్మగారు సభను ప్రారంభిస్తూ రైతు కాంగ్రెసు ప్రాముఖ్యతను తెలిపారు. రంగాగారు ఉపన్యసిస్తూ 1942 ఆగస్టు నుంచీ జరిగిన కథాక్రమం తెలిపారు. ఆగస్టు ఉద్యమంలో నేలవాలిన వీరవరులకు జోహారులన్నారు. ప్రజలందరూ కాంగ్రెసు సంస్థను బలపరచి స్వరాజ్య పోరాటమును ముందుకు తీసుకుపోవాలి. కాంగ్రెసు కార్యక్రమమును నెరవేర్చాలి. ప్రజలందరూ యెన్నికలలో కాంగ్రెసుకు అండగా నిలచి అఖండవిజయం చేకూర్చాలని రంగాగారు విన్నవించారు.

అందరి నోళ్లలో నానుతున్న చిత్రము.
ఇంకను పట్టణములో వుత్తమ చిత్రముగానే వున్నది.
సన్‌రైజ్ పిక్చర్సు వారి
మా - బాప్
తారాగణము:
వీణా, నజీర్, యాకూబ్, దీక్షిత్, జగదీశ్ సేత్.
తదితరులు.
12-10-1945 నుండి
రాజమండ్రి, మినర్వా టాకీస్‌లో
రెండవ వారము
అది గుడ్విన్ పిక్చర్సు కార్పొరేషన్ రిలీజు.

40/45 గ్యాలన్ ఖాళీ సెకండ్‌హ్యాండ్ పీపాలను కొనుటకు టెండర్లు కావలెను

స్థలము.	సంఖ్య.
1. బకింగ్‌హాం అండ్ కర్నాటిక్ మిల్సు, మదరాసు	805
2. ఆదోని ప్రూఫింగ్ కంపెనీ, ఆదోని	405
3. శాల్వేజి సబ్ డిపో, కొచ్చిన్	1700
4. శాల్వేజి సబ్ డిపో, తేనాంపేట, మదరాసు	3400

పీపాలు వాటివిషయమై గ్యారంటి లేకుండ అమ్మబడును. కాంట్రాక్టు నం. 117 రు ఫారములోని కంట్రాక్టు షరతులకు లోబడి అమ్మబడును. సదరు ఫారము యీ ఆఫీసులో చూచుకొనవచ్చును.

ఈ ఆఫీసునుండి అనుమతిపొంది పీపాలను ఆయాస్థలములవద్ద తనిఖీ చూచుకొనవచ్చును. టెండరుదారులు ఆఫరులను వారి స్వంతఫారములో వ్రాసి, సీలుచేసి సదరు కవరుమీద "టెండర్ నెం. D/4718/45" అని వ్రాసి పంపవలెను. మదరాసు సప్లయిస్ కంట్రోలరు ఖాతాలో యింపీరియల్ లేదా రిజర్వు బ్యాంకు ఆఫ్ యిండియాలో గాని లేదా గవర్నమెంటు ట్రెజరీలో గాని ధరావతుక్రింద రు 100/- లు జమకట్టి సదరు రశీదును ఆఫరుతో జతపరచి పంపవలెను.

టెండర్లు యీ ఆఫీసుకు 22-10-1945 తేది సాయంత్రము 5 గంటలలోగా చేరవలెను. అవి అంగీకారమునకు 8-11-1945 తేదివరకు పెట్టి యుంచవలెను. సరుకుల డెలివరీ ఆ స్థలమువద్దనే తీసికొనవలెను.

టెండరుదారులు తమ ఆఫరులను మొత్తము సంఖ్యకు గాని ఒక భాగమునకు గాని తెలుపవచ్చును.

D. K. V. RAGHAVA VARMA,
CONTROLLER OF SUPPLIES (DISPOSALS)
SOUTH INDIA CIRCLE,
UNITED INDIA BUILDING, ESPLANADE, MADRAS.

డి. ఎం. ఎం. స్పెషల్ జవ్వాది వత్తులు
జవ్వాదివత్తులలో శ్రేష్ఠమైనవి(రిజిస్టర్డు)
ఆహ్లాదకరమైనవి - మంచి పరిమళయుతమైనవి
అంటువ్యాధులను రానీయవు
దేవాలయములు, మసీదులు, చర్చీలలోని పూజలకు అవసరమైనవి. పడకగదులలోను, విందులలోను, చావడిలోను భోగకరములైనవి. ఒకసారి వాడిన పీటి గుణము మీకే తెలియును. ఒక శేరు (24 తులా) రు. 12/- పోస్టేజి వేరు.
ఎం. ముద్దన్న అండ్ సన్సు,
పర్ ఫ్యూమర్సు 158, అవెన్యూరోడు, బెంగుళూరుసిటీ.
జాబులు యింగ్లీషులో వ్రాయుడు.
M. MUDDANNA & SONS B. CITY DMM
ట్రేడ్ మార్కు.
W. P. S. M. M. 1

అమ్మకము

కొత్త దిల్‌పారోబరీ నూనెమిల్లు, 5. B. H. P. పీటరు ఆయిల్ ఇంజన్ సంపున్నా, 50 ft. సెక్షను డెలివరీ గొట్టములతో సహా. Apply to:-
KESIRAJU SRIRAMULU,
Agent: Hindu & Andhrapatrika,
Tadepalligudem.

నోటీసు

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లి॥ బెజవాడ, హెచ్. ఆర్. రూం, పంట పనిచేయు ఎస్. కేవళ అయ్యర్ జీవితముపై ధీమా చేయబడిన 365472 నెంబరు పాలిసీ పోయిన దని తెలియపరిచినందున, యీ తేది మొదలు నెలరోజులలోగా మా కెటి ఆక్షేపణలు రానియెడల డూప్లికేటు పాలిసీ యొసంగబడును.

Bombay, 14-10.45. } (Sd) H. EDWIN JONES Manager.

కంట్రోలు ధరపైన ఈక్షణమే దొరకును



EVEREADY
ఎవరెడి ఫ్లాష్ బల్బులు

ఇండియా పూలాలోనున్న చిల్లర దరవారీ దోకాణ ధరలు.

నెం. 4161 (2.5V)	మీడియం సైజులవి	రూ 31-4-0
నెం. 1162 (3.8V)		
నెం. 1163 (6.2V)	.. ....	.. 36-14-0

ఇండియా పూలాలోనున్న కొనువారికి చిల్లర ధరలు.

నెం. 1161 (2.5V)	డజాకొలది	6 అణాలు
నెం. 1162 (3.8V)		
నెం. 1163 (6.2V)	.. ....	8 ..

వెచ్చుగా వెల్గించవద్దు

NATIONAL CARBON COMPANY (INDIA) LTD.

బియ్యం, పిండి మిల్లు యజమానుదారు యెమెరీ వాడుకదారు అందరికి
"అలిరాక్సు" సింతెటిక్ హెమెరీ
"అలిరాక్సు" సరియైన హెమెరీ
"అలిరాక్సు" నప్పయి డిపార్టుమెంటువారిచేతను, ఇండియన్ రైల్వేలచేతను, వైమానికశాఖచేతను ఆమోదింపబడి కొనబడుచున్నది. తయారుచేయువారు:
THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.
ఇతర వివరములకు:—
M/s GORDON WOODROFFE & CO., (Madras) Ltd.,
Post Box No 42. : : MADRAS.

షైనింగ్ స్టార్ డైమెండ్సు (రిజిస్టర్డు)

రకములు:	
పెద్దసైజు 100 స్టోనులకు	రు. 23
21. 3. 4	.. 18
5. 6. 7	.. 16
8. 9. 10	.. 13
11. 50	.. 11

ఫ్యాన్సీ నగలకు! ప్రత్యేకముగా చేయబడినవి.
కే. అళగియ మనవాళన్ కెట్టి అండ్ కో,
మరాపు వ్యాపారం, తిరుచినాపల్లి.

ఇండియాలో తయారగు కలాన్నిటిలోకి పురాతనమైనది. శ్రేష్ఠమైనది. మంచి పెన్‌కాపీయింగు శిరా తయారుచేయువారు. నాలుగు కాపీలు గ్యారంటీ యివ్వబడును. వ్రాతకు, ఫౌంటెన్ కలాలకు, పెన్ కాపీయింగుకు, రబ్బరుస్టాంపులకు అన్నిరంగులలో దొరకును.

సోల్ యేజంట్: ది న్యూ స్టార్ అండ్ కంపెని, 73. నారాయణ మొదలి వీధి. మదరాసు.

ప్రకటన

ఇండియన్ గ్లోబ్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

స్థాపితము 1929 హెడ్ఆఫీసు బొంబాయి.

310 – 311, లింగచెట్టి వీధి, మదరాసు.

జీవితము, అగ్ని, నౌక, ప్రమాదాల బీమావ్యాపారము నిర్వహింపబడును

ఇందుమూలమున సంతోషపూర్వకముగ తెలియుచేయున దేమనగా, 1945 అక్టోబరు 15-వ తేదీన ఆంధ్రజిల్లాలకు, బెజవాడలో రాంగోపాల్ స్ట్రీట్‌నందు వీరి బ్రాంచి ఆఫీసు తెరవబడుచు మెసర్సు దంబు బ్రదర్సు బ్రాంచిమేనేజర్లుగా నియమింపబడియున్నారు

త్రికందాస్ శివజీ,
బ్రాంచి కార్యదర్శి.

THE UNITED COMMERCIAL BANK LIMITED

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్

2. రాయల్ మెక్సెంజి స్టేప్స్, కలకత్తా.
చందాదేసిన మూలధనము .... రు. 4 కోట్లు
చెల్లించిన మూలధనము .... రు. 2 కోట్లు
రిజర్వు ఫండు .... రు. 7½ లక్షలు.

పరిపాలకవర్గము:
శ్రీ జి. డి. బిర్లా (చైర్మన్)
శ్రీ రమణలాల్ జి. సరయ్యా (వైస్-చైర్మన్)
ఎం. ఏ., ఇస్పహాని (వైస్-చైర్మన్)
శ్రీ అనంతనరసింహులు
" మహాదేవ్ ఎల్. దహనుకర్
" నవీన్‌చంద్ర మహతాలాల్
" మదన్‌మోహన్ ఆర్. రూయా
" మోతీలాల్ లఖమయ్య
" బైజ్‌నాథ్ జలాన్
" ఈశ్వరీప్రసాద్ గోయెంకా
సర్ ఆదంజీహాజీ దాఊద్ కె.టి.
అన్నివిధముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును.
శ్రీ బి. టి. తాకూర్, జనరల్ మేనేజరు.
ఇండియా అంతటను విదేశములలోను బ్రాంచీలు ఏజన్సీ ఆఫీసులు కలవు.

310-11, లింగచెట్టి వీధి, మదరాసు
కె. ఆర్. కె. అయ్యంగార్, మేనేజరు.

సౌకార్ పేట (సబ్ ఆఫీసు)
ఆర్. వేణుగోపాల్, మేనేజరు.

క్రియోమాల్

మొండిదగ్గులను తుదముట్టును
సామాన్య శైత్యములకు, ప్రాంతైటీసునకు, ఉబ్బసమునకు, కోరింతదగ్గునకు, మరి యితర దగ్గులకు ఈ మందు అమోఘంగా పనిచేయును. ఇది ఇంగ్లీషు ఆయుర్వేద ఓషధులచే తయారుచేయబడి వెంటనే గుణమిచ్చును. మందిరుచిగలదగుటచే చిన్న పిల్లలు ఎగబడిత్రాగెదరు. పైగా ఏమాత్రం అపాయము చెయ్యదు. వెంటనే మీకెమిస్టువద్దనుండి ఒకసీసా కొనండి.

ది కలమాల్ కెమికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, బొంబాయి 14.
ఫోను: 61413. టెలిగ్రాములు: కలకైన్.
బ్రాంచీలు: కలకత్తా, మద్రాసు, కరాచి, ఢిల్లీ, అహమదాబాదు.

CREOMOL
FOR COUGHS & COLDS

కురుపులను త్వరగా మాన్పుకోండి

చీముపట్టి బాధకరమైనకురుపులు పోగొట్టుటకు వచ్చును:— వాటిని వేడినీటితోను, కూటికూర సబ్బు Cuticura Soap తోను కడిగి కూటికూర ఆయింటుమెంటు Cuticura Ointment ను కురుపుపైన రాయుడు.

కూటికూర ఆయింటు మెంటు
CUTICURA OINTMENT

కాంగ్రెసు సంఘటన

పెద్దాపురం, అక్టోబరు 10: ఉత్తర విశాఖజిల్లాకాంగ్రెసు కార్యసంఘము ఇక్కడి రమాదారి బంగళాలో గరిమెళ్ల కుమారస్వామిగారి అధ్యక్షతన యీరాత్రి 9 గంటలకు జరిగింది. ప్రధాన కార్యదర్శి నట్టి అనంతంగారి రాజీనామా అంగీకరించి గౌరు లచ్చన్నగారిని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కిల్లి అప్పల నాయుడుగారిని ఉపాధ్యక్షుని గను, బులుసు వేంకటరత్నంగారిని సహాయ కార్యదర్శిగను ఎన్నుకొని విద్యార్థి, కిసాన్ వగైరా కార్యక్రమాల నిర్వహణకై ఉపసంఘాల నియమించారు.

ఉత్తరవిశాఖ కాంగ్రెసు

నాయుల సభ

పెద్దాపురం, అక్టోబరు 10: ఉత్తర విశాఖజిల్లాకాంగ్రెసధ్యక్షుడు గరిమెళ్ల కుమారస్వామిగారి అధ్యక్షతన యీసాయంత్రం యిక్కడ జిల్లాకాంగ్రెసు వర్కర్ల మహాసభ జరిగినది. జిల్లా వివిధ ప్రాంతాలనుండి 120 మంది వర్కర్లు వచ్చారు. కీర్తిశేషులు ఈరు రేవితి నాయుడు, యళ్ళాయి సన్నయ్య, గంగి సత్యనారాయణ, ఈపరి పురుషోత్తం, జయంతి నారాయణ, గాంధి బలరామదాసు, కర్నేని రామదాసు మున్నగు మరికొందరు కాంగ్రెసువాదుల అకాలమృతికి సభవారు పరితాపం తెలియచ్చారు.

గరిమెళ్ల కుమారస్వామిగారు ఈమూడేళ్ల చరిత్రను వివరించారు.

ఈజిల్లాలో 43 నూరు ఆగస్టు ఉద్యమంలో జైలుకు పోయారని గౌరు లచ్చన్నగారు తెలిపారు.

జిల్లాలో జరగవలసిన కార్యక్రమమును గురించి సభవారు ఆలోచించారు.

గుంటూరుజిల్లా

తెనాలి, అక్టోబరు 10: గుంటూరు జిల్లా తెనాలి తాలూకా కాంగ్రెసు సంఘాలకు చెందిన సామానులు నిన్న నీ ఊరి పోలీసువారు జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు మంతెన వేంకటరాజుగారికి స్వాధీన పరిచారు.

గుంటూరుజిల్లా, తెనాలి తాలూకా కాంగ్రెసుసంఘాల కార్యాలయాలకు నిన్న సాయంత్రం కట్లూరి చంద్రమౌళిగారు ప్రారంభోత్సవం చేశారు.

గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యసంఘం తెనాలిలో మంతెన వేంకటరాజుగారి అధ్యక్షతన సమావేశమైనపుడు సానుభూతితీర్మానానంతరము 1942 ఆగస్టు ఉద్యమంలో తెనాలి, భీమవరం కాల్పులలో చనిపోయిన వారిని స్మరించారు. ఆలిపురం జైలులో మగ్గుతున్న వారిని తలచుకున్నారు. జైళ్లలోని దేశభక్తులను విడువగోరారు. ఎన్నికలలో ధనం వసూలుకు 25 మందిని ఉపసంఘముగా నియమించారు. వలంటీరు శిబిరము నేర్పరచవలచారు. ఇండోనేషియా నాయకుడు సోకర్నోను అభినందించి ఇండోచైనా మున్నగు దేశాల స్వాతంత్ర్యాభిలాషులు కమిటీవారు హర్షించారు.

ఇప్పటి పోలింగు స్టేషనులు సరిలేవు గనుక పర్దుబాటు చేయగోరారు.

జిల్లాలో లక్షమంది కాంగ్రెసు సభ్యులను చేర్చ నిశ్చయించారు. మద్రాసు ప్రభుత్వంవారు తలపెట్టిన ధర్మాదాయ చట్ట సవరణను ప్రజాప్రభుత్వానికి వదలేయగోరారు. ఆంధ్ర సంఘములను పునరుద్ధరించ నిశ్చయించి కార్యసంఘం భాధ్యులకు సూర్యదేవర రాజ్యలక్ష్మమ్మగారిని పాగి విజయరామరాజుగారిని ఎన్నుకున్నారు.

పెనుకొండ తాలూకా

పెనుకొండ, అక్టోబరు 6: జిల్లా కాంగ్రెసు అగ్రనాయకులు హరిదేవముద్రు నరసింగరావుగారు, నిన్న ఇక్కడకు వచ్చి తాలూకా కాంగ్రెసు సంఘమును యేర్పాటుచేశారు. ఎ. చిన్నబరరెడ్డిగారు అధ్యక్షుడుగను, బి. రామిరెడ్డిగారు ఉపాధ్యక్షుడుగను, కె. రామచంద్రయ్యగారు కార్యదర్శిగను, జి. వి. సత్యనారాయణగారు సంయుక్త కార్యదర్శిగను, పి. సుబ్బరామయ్య, యస్. వేంకటరమయ్య, వై. నాగయ్య, కె. రాఘవయ్య, లక్ష్మీనరసప్ప సి. నారాయణరెడ్డి, టి. నంజుండరెడ్డిగారలు కార్యసంఘ సభ్యులుగను ఎన్నికలు అయినారు.

పాలకొల్లు

పాలకొల్లు, అక్టోబరు 7: పాలకొల్లు పట్టణ కాంగ్రెసు కార్యసంఘం ఆద్దేపల్లి సత్యనారాయణగారి అధ్యక్షతన సమావేశమై అఖిల భారత సంఘ సంప్రదాయ స్థాపించ తీర్మానించారు. అందునిమిత్తము నిన్న కాంగ్రెసు కార్యక్రమానికన్న పాతికవేల రూపాయలు వసూలుచేయ తీర్మానించారు.

గన్నవరం తాలూకా

గన్నవరంతాలూకా కాంగ్రెసుసంఘ సర్వ సమావేశం అక్టోబరు 5 న మూలరామస్వామిగారి అధ్యక్షతన గన్నవరంలో సమావేశమైనది. ఆగస్టు ఉద్యమ నిహతులైన వీరులకు జోహార్లన్నారు.

కాంగ్రెసు బలపరచండి

రాజమార్గంసత్యాగ్రహం

కాళేశ్వరరావుగారి ఉద్బోధ

బెజవాడ: గాంధీ జయంతి సందర్భంలో అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతన 7 వ తేదీ అన్నారి పార్కులో సభ జరిగింది. కాళేశ్వరరావుగారు మాట్లాడుతూ, గాంధిగారి అహింసా, సత్య సిద్ధాంతాలను అనుసరించి పొలిటికల్ నాలోనూ, మన్ యిండియాలోనూ ప్రజలు వారి స్వాతంత్ర్య పోరాటాన్ని సాగిస్తున్నారు. మానవ జాతులకు స్వాతంత్ర్యాన్ని సంపాదించుటానికి ఇదే రాజమార్గం. దీన్ని ప్రపంచానికి చాటి గాంధిజీ మార్గదర్శకులయినారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుకే వోటుచేసి, పెనకటి లాగానే కాంగ్రెసుకు బాసటనిలిచి, ఆంధ్రదేశ ప్రతిష్ఠను నిలపండి అని చెప్పారు. ఎన్. వి. ఎస్. ప్రసాదరావు, ఆంజనేయ శాస్త్రిగారలు మాట్లాడారు.

ధర్మవరం

ధర్మవరం, అక్టోబర్ 7: నిన్న కోటలో కల్లూరు సుబ్బరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో హరిజన సముద్రము నరసింగరావుగారు ఉపన్యసిస్తూ కాంగ్రెసంటే జిల్లా ప్రజలకు గాఢాభిమానమును వివరించి తెలిపారు. నీలం సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తూ బ్రిటిషు ప్రభుత్వము ఎలా స్వప్రయోజనమాశించి నడుచుకుంటున్నదీ వివరించి యెన్నికలలో ప్రజలు కాంగ్రెసునే గెలిపించవలెనని హెచ్చరించారు.

కల్లూరు సుబ్బరావుగారు పర ప్రభుత్వముపోయి స్వంత ప్రభుత్వం రావాలని చెబుతూ ధర్మవరం తాలూకాలో హెచ్చుగా కాంగ్రెసు సభ్యులు కేరవలెనని హెచ్చరించారు.

పల్లము శ్రీనివాసులుగారు అధ్యక్షుడుగను వేముల వెంకటరంగయ్యగారు కార్యదర్శిగను ధర్మవరం తాలూకా కాంగ్రెసు సంఘము పునరుద్ధరింప బడినది.

పశ్చిమకృష్ణ

బెజవాడ, అక్టోబరు 9: పశ్చిమకృష్ణ జిల్లాకాంగ్రెసు వర్కర్ల సమావేశం 6 తేదీన జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షుడు మద్దాలి జగన్నాథంగారి అధ్యక్షతన జరిగింది. ఎన్నికలనుగురించి అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఉపన్యసించారు. కీర్తిశేషులు గోపరాజు బ్రహ్మానందంగారి మృతికి సంతాపం జెబుబుచ్చుతూ తీర్మానించారు. గ్రామాలలో విద్యార్థి, కిసాన్, యువజన, మహిళా కాంగ్రెసులవారు ఉమ్మడిగా పని చేయాలని కాంగ్రెసు సభ్యులను విరివిగా చేర్చాలనీ తీర్మానించారు. వచ్చే ఎన్నికలకు పోలింగు స్టేషన్లను ఎక్కువ చేయవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

నర్సాపురం

నర్సాపురం, అక్టోబరు 5: నర్సాపురం పట్టణ కాంగ్రెసు సంఘం నిన్న సాయంత్రం తోలేటి పేర్రాజుగారి అధ్యక్షతన సమావేశమైనది. నానుధూతి తీర్మానానంతరం ఎన్నికలు జరిగినవి. సింగంశెట్టి సుబ్బరావుగారు అధ్యక్షుడుగను, పైడిమర్రి సూర్యప్రకాశరావుగారు ప్రధాన కార్యదర్శిగను, పసుమర్తి వెంకట సుబ్బారాయుడుగారు సంయుక్త కార్యదర్శిగను, తోలేటి పేర్రాజు, గొట్టుముక్కల వెంకన్న, కొప్పాడి సూర్యనారాయణ, శ్రీమతి అయ్యదేవర బాలా త్రిపురసుందరమ్మ, పొన్నపల్లి వంకటేశ్వర్లు, ద్రోణంరాజు కృష్ణారావుగారలు సభ్యులుగను ఎన్నుకోబడినారు.

పందిళ్ళపల్లి

గుంటూరుజిల్లా పందిళ్ళపల్లి గ్రామ కాంగ్రెసు సభ్యులు అక్టోబరు 1 వ పుట్రేల రత్తయ్యగారి అధ్యక్షతన సభచేసి గ్రామ కాంగ్రెసు సంఘమును ఏర్పాటుచేశారు. మువ్వల పాంచజన్యంగారు అధ్యక్షుడుగను, వెళ్ళికోటయ్యగారు ఉపాధ్యక్షుడుగను, పంచాన్నల సత్యనారాయణగారు ప్రధాన కార్యదర్శిగను, గంజాలు సత్యనారాయణ, వంకా వంకటేశ్వర్లుగారలు సహాయ కార్యదర్శులుగను, గంటూ వేంకటేశ్వర్లుగారు కోశాధికారిగను, గొంగా నారపరెడ్డి, దోగిపర్తి వైరవమూర్తి, మున్నబోయిన లక్ష్మీనారాయణగారలు కార్యసంఘ సభ్యులుగను ఎన్నికలు జరిగినవి.

దుర్మరణం

తిరుపతి, అక్టోబరు 12: నాలుగురోజుల నుంచీ వ్యాంకిజగ్గిర ఒక బిచ్చగాడు పడి వున్నాడు, ఇతనికి కావలసిన వైద్య సహాయం, మిగతా సౌకర్యాలు జరగలేదు. న్యూసెన్సుగా ఆరోగ్యశాఖవారికి కొరుల కు తెలుపబడింది. వారు, ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకుపోవలసిందిగా పై అధికారుల ఉత్తరువులు చేశారు. ఐనా తీసుకుపోబడలేదు. బిచ్చగాడు అన్నాహారాలులేక అకస్మాత్తుగా అక్కడే చనిపోయాడు.

ముస్లిములకు విజ్ఞాపన

"జాతీయ ముస్లిములు నిలబెట్టు అభ్యర్థులకుగాని కాంగ్రెసు ప్రోత్సహించుచున్న అభ్యర్థులకుగాని బలపరచి మహమ్మదీయ స్వాతంత్ర్యానికి ఇస్లాం సంస్కృతికి, భారతదేశ అభ్యుదయానికి దోహదపడుగాక అని నడికుడి యువజన కాంగ్రెసు అధ్యక్షులు యస్. కె. మహబూబ్ గారు వచ్చే ఎన్నికలవిషయమై ముస్లిం సోదరులకు యీవిజ్ఞాపన కావిస్తున్నారు.

"పాకిస్థాన్ పేరట మహమ్మదీయుల నందరిని లీగు అభ్యర్థులకు వోటు యివ్వమని జనాబ్ జిన్నాగారు గర్జిస్తున్నారు. పాకిస్థాన్ ముస్లింలీగు అవధియని ఇంతకాలంగా జిన్నాగారు ప్రసంగిస్తున్నప్పటికి దాని స్వరూపం, అది ముస్లిముల అభ్యుదయానికి ఎలా తోడ్పడుతుందో ప్రపంచానికి తెలియజేయకుండా, అంటే, తానడిగిన కోర్కె ఏమిటో బహుశః తానే తమకు తెలియకుండా చెప్పుచున్నప్పటికి, ఇస్లాం మత ధర్మములకు విరుద్ధంగా ముస్లింసోదరులు జిన్నాగారిమాటలు నమ్మి మోసపోరని నా నమ్మకం.

"కోట్లకొలది ముస్లింసోదరులు తినుటకు తిండి, కట్టుటకుబట్ట, ఉండుటకు వసతి లేక అల్లాడిపోవుచున్నారే! 200 సం॥ ఆదిగా పరాధీనమై దాస్యశృంఖలాల్లో చిక్కుపడి ఆధ్యాత్మిక, ఆర్థిక అభివృద్ధి లేక కృశించిపోవుచుండమని ఖురాన్‌లో యెక్కడైనా చెప్పబడివున్నదా? ఈ విషయాన్ని జిన్నాగారు గుర్తించక క్రిప్సు మనదేశము వచ్చినప్పుడు గాంధిగారు "మనము ఉభయులము ఒకే కారులో జిల్లి స్వాతంత్ర్యము అడుగుదమనగా నాకు స్వాతంత్ర్యమే అవసరం లేదని జిన్నాగారు సమాధానమిచ్చారు. వారు ఇస్లాంమతము, మహమ్మదీయుల అభీష్టమునకు విరుద్ధంగా ప్రవర్తించుచున్నారనుటకు సందేహంలేదు. స్వతంత్ర మతము, స్వతంత్రజీవమునకు శతాబ్దాలాదిగా అలవాటు పడ్డ ప్రతిమహమ్మదీయసోదరుడు శరీరములో తుదిరక్తమున్నంతవరకు పోరాడి చరిత్రలో తమ పేర్లను సువర్ణాక్షరములతో లిఖింపబడే భాగ్యత మనపైవున్నది. యావద్భారత దేశ స్వాతంత్ర్యానికి జీవితాన్ని అర్పిస్తున్న కాంగ్రెస్ రాష్ట్రపతి ఎవరు? అల్లా అనుసరులలో అగ్రగణ్యుడు కాదని కాదని ఎవరైనా అనగలరా? జనాబ్ జిన్నాగారు కాంగ్రెస్ హిందూసంస్థ అంటే "మహమ్మదీయుడైన నేను కాంగ్రెసును హిందూసంస్థగా మార్చడానికి ఎన్నడు సహించనని" ఘంటాపథంగా అజాద్ చెప్పారు. పైగా కాంగ్రెస్ స్వయం నిర్ణయాధికారమును ఎన్నడో గుర్తించి విపులముగా వివరించి ఒక స్వరూపాన్ని ఇచ్చి ముస్లింప్రజానీకానికి అందచేసింది. అంతకుమించిన వాగ్దానాన్ని యేసంస్థయినా, జిన్నాగారైనా సాటిసోదరులకు యియ్యగలిగిరా? దేశమును విభజించిన, మహమ్మదీయుల నెదుర్కొను పారిశ్రామిక, ఆర్థిక సమస్యలను ఎట్లు పరిష్కరించెదరో చెప్పమని అసఫ్‌ఆలీగారు జిన్నాగారికి సవాలు చేయగా యింతవరకు సమాధానము యిచ్చియుండలేదు. ముస్లింలు అధికసంఖ్యాకులగా వున్న రాష్ట్రాలలో స్వయంనిర్ణయాధికారం ప్రతిపాదించుటమే కాకుండా హిందువులు అధికసంఖ్యాకులుగా వున్న రాష్ట్రాలలో సోదర మహమ్మదీయుల రక్షించే నిమిత్తం ఫెడరల్ ప్రభుత్వవిధానంలో మీలైనన్ని సౌకర్యాలు సిద్ధంచేయగల సరిహద్దు ప్రణాళిక జాతీయ ముస్లిములవద్ద వున్నదని చెప్పిరి. దీనిబట్టి జిన్నాగారి పాకిస్థాన్ కేవలము బూటకమనినాడును, విడివాదమేయని, స్వాతంత్ర్యసగులకు దీనమహమ్మదీయుల రక్తమాంసాల జీవించే మహమ్మదీయ ధూర్తులకు ప్రయోజనార్థమై యీపాకిస్థాన్ పుస్తకం పంపబడినట్లు వ్యక్తమౌతుంది. అందువల్లనే మహమ్మదీయులపట్ల జిన్నాగారి ప్రశస్తిబాంబును గుర్తించి మన ఉలేమాలు, మౌల్వీలు, సుప్రసిద్ధులు మహమ్మదీయ రాజకీయనాయకులు ఢిల్లీలో సమావేశమై జిన్నాగారిని వారి అనుచరులను, రాబోయే ఎన్నికలలో ఎదుర్కొనానికి నిశ్చయించారు. జాతీయముస్లింలు నిలపెట్టు అభ్యర్థులనుగాని, కాంగ్రెస్ ప్రోత్సహించుచున్న అభ్యర్థులనుగాని, బలపరచి మహమ్మదీయ స్వాతంత్ర్యానికి, ఇస్లాం సంస్కృతికి, భారతదేశ అభ్యుదయానికి దోహదపడుగాక అని మహమ్మదీయ సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

భూమితగాదావల్ల దెబ్బలు

పీలేరు, అక్టోబరు 10: యిక్కడికి సమీపాన నున్న కొత్తపేటగ్రామంలో భూముల తగాదావల్ల రెండుపార్టీలవారికి తగాదా వచ్చి కర్రలతో కొట్లాడుకున్నారు. ఒకపైపున 9 మందికీ, మరొకపైపున 6 మందికీ తీవ్రంగా దెబ్బలు తగిలినవి. దెబ్బలు తగిలినవారినందరినీ పీలేరు ఆస్పత్రికి తీసుకువచ్చారు. పోలీసులు నిన్న నల్లపాటి పార్టీలవారికి 17 మందిని అరెస్టుచేసి రిమాండులో ఉంచారు. పోలీసు దర్యాప్తు చేస్తున్నారు.



తిరుగలియు



భారత్ పిండి మరయు

ఈ భారత్ పిండి మరవలన

ఈక్రింది సౌకర్యములను పొందవచ్చును.

1. సులభముగా పనిచేయవచ్చును.
2. తేలికగా త్రిప్పుటకైనను ఉపకానికిక్కడవచ్చును.
3. అన్నివిధములయిన నవధాన్యములను విసరవచ్చును.
4. మూడువిధములుగా పిండి:—అనగా పప్పు, నూక, పిండి విడువడు విగిన సారపదార్థమును అదుర్చుకొనియున్నది.
5. పొట్టి నవధాన్యము మొదలు పంచ నవధాన్యములను విసరవచ్చును.
6. రయిలు ఛార్జీలతోసహా వెల రు 40/- అ మాత్రమే.

అన్నిజిల్లాలలోను యేజంట్లు కావలెను.
వివరములకు వ్రాయుడు.

కొమ్మారెడ్డి బ్రదర్సు, డిస్ట్రిబ్యూటర్సు, బెజవాడ.
రచయితలవారు:

భారత్ మెకానికల్ వర్క్సు
హాస్పిటల్ రోడ్డు — బెజవాడ.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లాపావయ్యపాత్రుడు & బ్రదర్,
11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి.
తిరుచినాపల్లి బ్రాంచి: 15 పురశయిపిళ్లైవీధి, తెప్పకుళం. P. O.

మీ దుస్తులను సబ్బును పొదుపు చేయండి

1 మరకిని వదల్చుటానికి బట్టలను వేడినీటిలో నానబెట్టండి.
2 501 సబ్బును కొలదిగా-మైలను తొలగించుటకు సరిపోయినంత మాత్రమే-పట్టించండి.
3 పరిశుభ్రమైన నీటిలో బట్టలను బాగా శుభ్రపరిచండి.



ఈ విధంగా చేస్తే సబ్బు పొదుపు అవుతుంది; బట్టలూ మన్నుతాయి.

501 సబ్బులు

టి టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

చక్కని కేశముల కిటుకు



వెంట్రుకలు పొడుగ్గా అందంగా వుండుకొనే మార్గం చాలా సులభం. స్వస్తిక్ పరిమళ కాస్టరాయిల్ వాడే వారందరికీ తెలుసు కిటుకు సున్నితమైన పరిమళంగల ఈ తైలాన్ని రోజూ మర్దనా చేస్తే సరి.

స్వస్తిక్ పరిమళ కాస్టర్ ఆయిల్

స్వస్తిక్ కాంతి సబ్బువాడి చూడండి! మీ అందాలకాంతి తప్పక వృద్ధి చేస్తుంది.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి, 15.

సెల్స్ డిపో: 158 బి. రాజా, జి. టి., మదరాసు.

బహిరంగ వేలం

కర్నూలు జిల్లా శిరివెళ్ల తాలూకా గోనుపాడు గ్రామములో ఫారెస్టు కార్యాలయమువారి ఆధీనములో ఉన్న ఉంగు పట్టిలను ఫిబ్రవరి 5 ఉదయము 10. 399 నుండి 2- వంటలు 50: ఇందులో ఉండు కొంపలును గోడలు, కిటికీలు, తలుపులు, పైకప్పులతో ఉండు రెండు యూనులు గూడా చేరి ఈ క్రింద వ్రాసినవే 1-11-1945 మధ్యాహ్నము 12 గంటలకు గోనుపాడు గ్రామములో బహిరంగముగా వేలము వేయబడును. కొనదలచువారు వేలము మర్నాటులకలోబడి కొనవచ్చును.

ఏ. కృష్ణప్ప అండ్ సన్సు,
కడప.

కావలెను

పై బాగుపట్లాలలో యెస్టేటులో పని చేయుటకు గాను 1 వర్షమెంటులో, నూతనముగా పిలవను పుచ్చుకుంటూ యున్న వ్యవసాయ డిపార్టుమెంటులో పనిచేసిన వాళ్లు పాఠశాలలోనూ పాట్లులోనూ చేసిన కాపిస్టులుగాను వ్రాసుగాయండి నమ్మకముగా పనిచేసే వుద్దేశమున్న వాళ్లు 15-11-45 లేదీ మధ్య అప్లికేషను పంపుకొనవచ్చును. వచ్చినవాళ్లకు పించను ఎంత వచ్చునో ఆ జీతం యివ్వబడును. నివసించుటకు క్వార్టర్లు యివ్వబడును.

బాక్సు నెం. 1263,
C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముక గలరు

ప్రతిదినము మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము రాలాముగా ప్రవహింపనిచో మీరు తిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే బుగిరిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్సత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా తోచును.

భేదిమందులు చాల్కాలము సుఖముగనే కలిగించును. ప్రేగులు కదిలినంత మాత్రమున అస్వస్థత తొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపకరించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రసారమునకు అద్భుతముగా పని చేయును. ప్యాకేజి మీద కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు. ఇతర నుండులను వాడవద్దు.

CARTER 27

కుష్ఠు

బొల్లి, సెగ, సవాయి, మొదలైన సకల దేహములకు

గ్యారంటీ చికిత్స.

10 భాషలలో క్యాటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము

రెడ్డి అండ్ కో (రిజిస్టర్డు)

గోపాలపురము, తణుకు.

D.D.D.

ప్రణములకు

ప్రణములకు ప్రసిద్ధిపొందిన డి. డి. డి. ప్రిస్క్రిప్షనంతె D.D.D. Prescription పుత్తడమైన మంచు మేలాకటేలేదు. ద్రవరూపమైన యీ మందు చర్మములోనికి ప్రవేశించి అలజడి పుట్టు తగ్గించును. దీనివలన చర్మద్వారా మీకు దాన రగిలించుచున్నదు ద్వారాన్నే నిర్మూలేదు ఉపశమించుకొన్నదు. కాంతెం డి.డి.డి. ప్రిస్క్రిప్షన D.D.D.Prescriptionవాడిన యెడల మందనే పుచ్చకుచుదు రగును. మొటిమలు చర్మపు మచ్చలు పోవును. డి. డి. డి. ప్రిస్క్రిప్షన D. D. D. Prescription విశదవిరహితమైనది. ఖరీదూ, దీనగగుట్టు, దొబ్బుడు ప్రదేశములు మరపడు. తామర, మరేకియా పుండ్లు మొదలైనవి గుణమిచ్చును. మొటిమలంతటి వద్దను బ్రతుకులోపుడు పోవును.

ఏనుగ గజ్జి
మొటిమలు
యెగ్జీమా
సమస్త
చర్మ
వ్యాధులకు
సులభమైన
ద్రవ రూపమగును
వాడుట్టును

డి. డి. డి. ప్రిస్క్రిప్షన

D.D.D. PRESCRIPTION

కాంగ్రెసుకే జయం కలిగించండి

లక్షలాదిసభ్యులుగా జేరండి

శ్రీ కళా వెంకటరావు ప్రబోధం

బుట్టాయి, అక్టోబరు 9: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శి కళా వెంకటరావుగారు నిన్న నిక్కడకు వచ్చారు.

మధ్యాహ్నము జిల్లా కాంగ్రెసు భవనములో జిల్లా కాంగ్రెసు వర్కర్ల సమావేశమునకు హాజరై కాంగ్రెసు వ్యవహారము లనేకం చర్చించారు. అన్ని తాలూకాలనుంచి వర్కర్లు యీ సమావేశానికి వచ్చారు.

సాయంత్రము కాంగ్రెసు భవనముపద్దగా. బా. రామకృష్ణంరాజుగారు కన్యతీసను జరిగిన సభలో వెంకటరావుగారు ఇలా ఉపన్యసించారు.

పాత సంగతులు విడవండి, మరువండి అని వేవల్ అన్నాడు. ఈదేశంనుంచి వైస్రాయిని పంపివేసి ఆమేరమీద త్రివర్ణ పతాకం ఎగరేసేవరకు మన ఉద్యమము ఎలా విడువగలము? వెంకట్రావుగారు ప్రశ్నించారు.

బ్రిటిష్ ప్రభుత్వమువారు భారతీయులపైచేసి చూపిన అనేక నిర్బంధ విధానాలను వివరించి చెప్పుతూ నిరాయుధులైన మనప్రజల నప్పట్లో యెట్లు హింసించారో అ విషయమంతా మనలో నాటియుండగా మన పెట్లు మరవగలమన్నీ ప్రశ్నించారు.

ఈ మూడు 4 కోట్లమంది కాంగ్రెసు సభ్యులను దేశంలో చేర్పించాలని 18 సంవత్సరాలు దాటిన స్త్రీ పురుషులందరూ నవంబరు 30 లోగా కాంగ్రెసు సభ్యులుగా చేరాలని హెచ్చరించారు.

ఈ ఎన్నికలు చాలా ముఖ్యము, కాంగ్రెసుకే జయం కలిగించాలని ప్రబోధిస్తూ, కమ్యూనిస్టుపార్టీ సర్కులర్లు అనేకం సభలోచదివి ఆ పార్టీ ఎటువంటిదో తెలియజెప్పారు. "5 గ్రామములో ఎంత మంది కాంగ్రెసు వాదులున్నారు? వారి పలుకుబడి ఎటువంటిది? దానిని తగ్గించడానికి యేమిచేయాలి" అన్న మూడో సర్కులరున్న, ఆంధ్రపత్రిక 18-8-44 సంచికలో ప్రకటితమైన "సంస్కరణ వాదులు...తొలగింపబడుదురు." అన్న సర్కులరున్న చదివి చెప్పారు.

వ్యక్తి సత్యాగ్రహమునుగూర్చి కమ్యూనిస్టు పార్టీవారు అప్పట్లో ప్రచురించిన వాటినుండి యీ వాక్యాలనుచదివి వివరించారు. రిఫరెన్సులు కాంగ్రెసుకు సంబంధించినవి.

"They feared the masses and trusted Imperialism—They put their class (bourgeoise) above the nation...They hand over national organisers to Imperialism for safe custody--They dissolve Congress organisations lest the people might use it as instrument of a mass struggle...The struggle is a Jolly Merry go-round. Shut up your irrelevant scoffer! It is a nation's solemn non-violent suicide. In the phase of its decay Gandhism can only pursue an anti-struggle and Compromising Policy...The future under Gandhism is to lose all that the Congress has built up so far... Human wit could not have drawn up any better rules for sabotaging all struggle and for dashing the national movement to pieces...Every Congressman must be made to realize that this Satyagraha can only lead to our prostration before theenemy. ...That we have a national leadership that can offer such a plan is the supreme tragedy of the situation..."

ఇంకను కమ్యూనిస్టుల కాంగ్రెసు విద్రోహ ప్రచారమునుగూర్చి అనేక దృష్టాంతములు తెలిపి ఎన్నికలలో ప్రజలిట్టివారికి డిపాజిట్టు దక్కకుండా చేయగోరారు.

సభాధ్యక్షుని వందనవాచకంతో సభ ముగిసినది.

నంద్యాల

నంద్యాల, అక్టోబరు 8: "వైస్రాయి మన్నించి మరచిపొండి అన్నాడు. దేనిని మనం మన్నించేది? దేనిని మరచేది? బెంగాలు క్షామమునా, దేశ స్వాతంత్ర్యం కోసమై బలిపోయిన వారినా, భారత స్వాతంత్ర్యమునా, బ్రిటిషువారి అత్యాచారములనా?" అని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి కళా వెంకటరావుగారు ఇక్కడ 6 వ తేదీ సాయంత్రం యలమూరు యల్లయ్యగారి అగ్రక్షతన జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ చెప్పారు. ఉపన్యాస క్రమంలో వారిలా హెచ్చరించారు. భారత స్వాతంత్ర్యమును ఎన్నటికీ మరచిపోము. ప్రజల తుపాకి గుండ్లు పేల్చినవారిని మన్నించలేము. భారత స్వాతంత్ర్య యోధులు ఉరికంబాల నెక్కడము తుపాకి గుండ్లకు ఛాతీ చూపడము మరలేదు.

కాంగ్రెసు జయం దేశానికి స్వరాజ్యం

సిమ్లా సభ బ్రిటిష్ ఎన్నికల తంతు

ఆంధ్రప్రజకు పట్టాభిగారి హితవు

కాకినాడ, అక్టోబరు 10: "దేశంలో ఉన్నవి రెండే పార్టీలు జనతా కాంగ్రెసు, రెండోది బ్రిటిషు. కాంగ్రెసు పరంగా లేనివారు రెండోదానిలో ఉన్నట్లేనని కాంగ్రెసు కార్యదర్శి పట్టాభి సీతారామయ్యగారు బులుసుసాంబమూర్తిగారి అగ్రక్షతన సాంబమూర్తి పార్కులో నిన్న సాయంత్రం జరిగిన పెద్ద బహిరంగసభలో ఉపన్యసిస్తూ చెప్పారు. తొలుత నగర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు పెంపలికంటి తిరుమలరావుగారు స్వాగతమన్నారు. సూర్యనారాయణ భాగవతార్ గారు జాతీయ గీతాలు పాడారు.

ఉపన్యాస క్రమంలో పట్టాభిగారు యుద్ధారంభంనుంచి క్విట్ ఇండియా తీర్మానంవరకూ జరిగిన చరిత్ర విశదీకరించారు. కాంగ్రెసు నాయకులు గతానికితుదిపాడుణ, వర్తమానానికి వాగ్దానాలు, ముందు కు హామీ యివ్వాలని కోరిన ప్రభుత్వమే మూడేళ్ల అనంతరము నిత్యంతరం కానక తికిగి గాంధీజీతోను కాంగ్రెసుతోను రాజీకై సంప్రదింపులు జరపటం కాంగ్రెసుకు గొప్ప విజయమన్నారు.

కాంగ్రెస్ నాయకులు జైళ్లలో ఉండగా బయట ఉన్న పెద్దలు కొందరు నిరుత్సాహంగా మాట్లాడటం నిరసింపదగినది; ఏ ఎటువన్నా మూడేండ్ల అజ్ఞాతవాసానంతరము కాంగ్రెసు జయప్రదముగా బయటపడటం గొప్పసంగతని పట్టాభిగారు హర్షించారు.

సిమ్లాసభానంతరం ఒకటి రెండునెలల్లో ఏదోచేస్తామని లార్డువేవల్ రాష్ట్రపతి ఆజ్ఞతో చెప్పినట్లు తెలుస్తుంది. కాని అనంతరం కథ చూస్తే వేవల్ నిజాయితీ శంకించవలసివస్తున్నది. రష్యావారి ఒత్తిడివలన సిమ్లాసభజరిపినట్లున, బ్రిటిషువారి అత్యాచారముయు పన్నిన పన్నాగమే సిమ్లాసభ అనిన్నీ తేటతెల్లమైనవని పట్టాభిగారు వెల్లడించారు.

ఇటీవలి సరికొత్త బ్రిటిషు ప్రస్తావనను తిరస్కరిస్తూ రాజ్యాంగరచనాసభలో స్వదేశ సంస్థానాలకు కలిగించే ప్రాతినిధ్య విషయం విమర్శించారు.

కాంగ్రెసు నిర్మాణకార్యక్రమం విశదీకరించి గ్రామాలు స్వయంపోషక రీత్యా పురోద్ధరణ కావాలన్నారు. నిరక్షరాస్యత తొలగాలి. జాతీయ ప్రభుత్వంరాగానే అయిదేళ్ల ప్రణాళికతో నిరక్షరాస్యత తొలగించగలదని పట్టాభిగారు తెలిపారు.

దేశంలో రెండే పార్టీ లున్నవి. కాంగ్రెసు పరంగా లేనివారు బ్రిటిషు తరపుగా ఉన్నట్లే. "ఇండియాను విడిచిపోండి మేమెప్పుడూ మీ దాస్యంలోనే ఉంటాము" అన్నది అవతలివారి నినాదం. మనవిధి విస్పష్టం మన నినాదము, ఆదర్శమూ ఒక్కటే. కాంగ్రెసుకే జయం, దేశానికి స్వరాజ్యం. కనుక ప్రజలందరూ కాంగ్రెసును ఎన్నికలలో గెలిపించి స్వాతంత్ర్యగమ్యస్థానం చేర్చవలెనని పట్టాభిగారు హెచ్చరించారు. బి. యస్. మూర్తి, బులుసు సాంబమూర్తిగారలును ఉపన్యసించారు. మొ. తిరుమలరావుగారి వందన వాచకంతో సభ ముగిసింది.

నిన్న సాయంత్రం కాలేజి ఆవరణలో పట్టాభిగారి గౌరవార్థము విందు జరిగినది.

గాంధీజయంతి

పోలాకిలో ఉత్సవాలు పి. సూర్యనారాయణగారి అగ్రక్షతను జరిగినవి. బి. ఎల్. నారాయణగారు గాంధీజి జీవితాన్ని గూర్చి మాట్లాడారు. పల్లిపేటలో పిల్లారావులు పెద్దిగారి అగ్రక్షతను ఉత్సవాలు జరిగినవి. ఏ. పరమన్న, డి. నారాయణరెడ్డిగార్లు మాట్లాడారు. విశాఖపట్నంలో జయంతి ఉత్సవాలు ఆఖరురోజు సందర్భంలో తెన్నేటి విశ్వనాథంగారు బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానాలను చదివి వినిపించారు. రాబోయే ఎన్నికలను గూర్చి చెప్పారు. తిరువళ్లూరు దగ్గిర నాగలాపురంలో ఉత్సవాలు ఆఖరున అన్నప్రదానం జరిగింది. తిమ్మసముద్రంలో అయ్యతన్న గోపాలశర్మగారు నిర్మాణ కార్యక్రమంగూర్చి చెప్పారు. గుడివాడ తాలూకాలో 70 గ్రామాల్లో ఉత్సవాలు ఉత్సాహంతో జరిగినై. పీరంకిలాకుదగ్గర కొల్లి పరసూరయ్యగారి అగ్రక్షతను సభ జరిగింది. కొడాలి ఆంజనేయులుగారు మున్నగు వారు మాట్లాడారు. పాలకొండలో లింగం నారాయణరావుగారు ప్రస్తుతం ప్రజల కర్తవ్యాన్ని గూర్చి ప్రబోధించారు. కూరాడలో బొబ్బా ఆదినారాయణమూర్తిగారి అగ్రక్షతను సభ జరిగింది. పెంజెంద్ర అయినంపూడి గ్రామాల్లో సభలు మహోత్సాహంతో జరిగినై, సూడవల్లిలో కోగిసేని కుటుంబయ్యగారి అగ్రక్షతను సభ జరిగింది. తాడిపత్రిలో ఖాదీ అమ్మకం, భజనలు, సంగీత కచేరీలూ ఉపన్యాసాలు జరిగినై.

తొమ్మండుగురు కమ్యూనిస్టులకు శిక్ష

బందరు, అక్టోబరు 9: చింతగుంట పాలెంలోని విలేకూడ్వాహ సందర్భంలో కమ్యూనిస్టులు కానివారిని 4 గుర్తి కొట్టారని పోలీసుకేసును సబ్ మేజిస్ట్రేటు కె. గోపాల కృష్ణయ్య చౌదరిగారు ఈ 6 న తీర్పు చెబుతూ యీ క్రిందివారిగా శిక్షలు విధించారు. (1) సింగంశెట్టి శివరామయ్య (2) సజ్జా చంద్రశేఖరరావు, (3) భోగాదుల రామారావు (4) సజ్జాబుల్లి ఉశక్కి (5) సజ్జాచిన ఉశక్కి (6) ఉక్కు వెంకటరత్నం (7) కూర్మి మల్లికార్జునుడు (8) మోదమను శ్రీహరిరావు(9) యరగాని నారాయణస్వామిగార్లకు ఇ. పి. సి. 147 కింద ఒక్కొక్కరికి రెండుమాసాల కఠినశిక్షగు 1, 5 ముద్దాయిలకు ఐ. పి. సి. 323 కింద ఆరేసి మాసాలు కఠినశిక్షగు. ఈముద్దాయిలు చెబ్బతిన్న నలుగురిపైపెట్టిన రెండుకేసులూ లోగడ కొట్టివేయబడినవి.

గాంధీజీ రాకకై ప్రయత్నము

శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు ఇలా తెలుపుతున్నారు:

పూజ్య బాపుజీ మద్రాస్ వచ్చునపుడు దారిలో జెజవాడయందు ఒకదినము ఆగునటుల ప్రయత్నముచేయుచున్నాము. ఆంధ్రరాష్ట్ర హిందీ సభవారు కూడ యత్నించుచున్నారు. నేనును కోటిగజాల నూలుకొనుక ఆరోజు సమర్పించుటకై ప్రయత్నము చేయుచున్నమాట నిజము. ఇక బాపుజీ కృప.

ఎన్నికలలో ప్రజల విధి

కాంగ్రెసునే గెలిపించాలి

పట్టాభి, వేంకట్రావుగార్ల ఉపన్యాసాలు

జెజవాడ, అక్టోబరు 12: నిన్న సాయంత్రం గాంధీపార్కులో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శి కళా వెంకటరావుగారి అగ్రక్షతన జరిగిన బహిరంగసభలో డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు ఉపన్యసిస్తూ కమ్యూనిస్టుల పితృదేశమైన రష్యాదేశమందలి మార్పులను వివరించి అక్కడ ప్రజాస్వామ్యానికి భిన్నంగా జరిగిన నిరంకుశ కృత్యాలనూ, ప్రజలను హింసించిన కార్యకలాపమును విపులంగా తెలిపారు. 30 సంవత్సరాలలో రష్యా రాజ్యాంగ విధానమందు వచ్చిన మార్పులు వివరిస్తు మొదట్లో నిషేధించినవి స్వంతానికి డబ్బు నిలువవేసి కోవడము, ఉద్యోగిబృందము ఏర్పడడము మొదలైనవి తెలిపారు. కమ్యూనిస్టుపార్టీలో మెంబర్లు కానివారిని నానా హింసలుపెట్టారు. హింసవల్లనే ఆపార్టీ పెద్దదైనది. హింస, రక్తం, మరణం అనే వాటిమీదనే ఆ పార్టీ విధానం వర్ధిల్లినది

ఎన్నికలవిషయం ప్రస్తావిస్తూ కాంగ్రెసుకు ప్రజలకేక్కే ఆధారము. కాంగ్రెసు స్వరాజ్యంకోసం పోరాడుతున్నది. 1937 ఎన్నికలలో కాంగ్రెసును గెలిపించగా ప్రజలకు అనేక విధాల సహాయంచేసింది. ఇప్పుడు తిరిగి కాంగ్రెసును గెలిపించి స్వరాజ్యమును దగ్గిరకు తీసుకురండి. ప్రజలు తమహక్కైన ఓటును ఎవరికిస్తేవారు పరిపాలన చేస్తారు. మీరు కాంగ్రెసుకే ఓటివ్వండి" అనిపట్టాభిగారు హెచ్చరించారు.

సభకు జెజవాడ గోపాలరెడ్డి, మల్లిపూడి పర్లంరాజు, మాగంటి బాపినీడు, పి. యల్. యస్. రాజుగారలు విచ్చేశారు. తొలుత సభాధ్యక్షుడు కళా వెంకటరావుగారు ఉపన్యసిస్తూ గాంధీమహాత్ముని "Do or Die" అన్న మంత్రోపదేశ తాత్పర్యమును వివరించిచెప్పారు. ప్రపంచంలోని ప్రజాసంఘటనలోకి కాంగ్రెసు అసమానమైనదని తెలుపుతూ దేశం మొత్తంమీద నవంబరు 30 లోగా 4కోట్ల మందిని, ఆంధ్రదేశంలో నాలుగైదులక్షల మంది కాంగ్రెసుసభ్యులుగా చేరాలని వెంకటరావుగారు హెచ్చరిక చేశారు.

ఎన్నికల విషయం ప్రస్తావిస్తూ పాత యెన్నికలలో పోటీచేసి దెబ్బతిన్న జస్టిస్ పార్టీ జెజవాడ గోపాలరెడ్డిగారిని ఎదిర్చి 22 వేల వోట్ల తేడాతో ఓడిపోయిన జెజవాడ రామచంద్రారెడ్డిగారి నాయకత్వాన తిరిగి పోటీచేయవస్తున్నదన్నారు. ఈ మధ్యకాలంలో యీ పార్టీ నాయకులు నేషనల్ వార్ ఫ్రంటుకు ప్రముఖులైనారు.

ఇప్పుడు మరొక పార్టీ నిన్నమొన్నటి వరకు కాంగ్రెసు తరఫేనిప్రచారం చేసుకున్నది. ఇపుడు కాంగ్రెసుతో పోటీ చేయవస్తున్నది. అదుమదూచి కాంగ్రెస్ నుదెబ్బకొట్టి స్వంత బలాన్ని యెక్కువ చేసుకోవడమే కమ్యూనిస్టు పార్టీ యెత్తుగడ అని చెప్పి వెంకటరావుగారు ఆ పార్టీ యెలా కాంగ్రెస్ వ్యతిరేకంగా నడుచుకుంటూ వచ్చినది తెలిపారు. ప్రజలవిధి కాంగ్రెసుకే ఓటుచేసి గెలిపించవలసిన వెంకటరావుగారు హెచ్చరించారు.

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) కొప్పు మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు తరపున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, నిజాంస్టేట్సు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన వరతులపై యేజంట్లు కావలెను.

వివరములకు

ఎస్. వి. రామస్వామి అండ్ బ్రదర్స్,
చీఫ్ యేజంట్లు,
బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
యెస్ప్లనేడ్, మద్రాసు.

కెనికోస్
పార్కు లివర్ ఆయిల్
బలము, శక్తికి
VITAMIN STRENGTH
18,000 I.U. OF VITAMIN A AND 1420 I.U. OF VITAMIN D
KENICO PRODUCTS
KARACHI

ప్రెసిడెన్సీ లైఫ్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి.
మదరాసు బ్రాంచి
30, మింటువీధి, పార్కు టౌన్, మదరాసు.

మా కంపెనీ తరపున ప్రెసిడెన్సీలో అన్ని జిల్లాలయందు ఆర్గనైజర్లుగాను యేజంట్లుగాను పని చేయుటకు గౌరవము, పలుకుబడి గల వారు కావలెను. వ్యాపారము గ్యారంటీ చేయువారికి మంచి లాభకరమైన మరతు లివ్వబడును.

బ్రాంచి సెక్రటరి.

రాజాస్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.

సురజ్జనులు
వజ్రములు
313, ఎస్ప్లనేడ్, మదరాసు.

కాంగ్రెసుకు అఖండ విజయం కలిగించండి

కడియాల యానాదయ్యగారి మరణవృత్తాంతమై విచారణ జరిపించాలి

ఒంగోలు తాలూకాలో రంగాగారి కాంగ్రెస్ ప్రచార ప్రబోధములు

స్వాతంత్ర్యమును ఎవరూ ప్రసాదించనక్కరలేదు. సంపాదించే శక్తి బాధ్యతలు ప్రజలు కున్నవి. వచ్చే ఎన్నికలు దేశానికి పరీక్ష వంటివి ప్రజలందరు కాంగ్రెసులో చేరి సత్వర స్వాతంత్ర్య సిద్ధికై క్విట్ ఇండియా తీర్మానమును పురస్కరించవలెను.

వైస్రాయి బహులున స్వతంత్ర భారతాధ్యక్షుడు రాజ్యానికి వచ్చినవాడే, ఢిల్లీ దివాణంవారి జాతీయపతాక పెగిరిన నాడే మనకు పూర్ణస్వరాజ్యం వచ్చినట్లనుకోవాలని వెంకటరావుగారు తెలిపారు.

యలమూరు యల్లయ్యగారును, వై పాసుబ్రహ్మణ్యశర్మగారును ఉపన్యసించారు.

ఆనాటి మధ్యాహ్నము జిల్లా కాంగ్రెసు భవనంలో జరిగిన కాంగ్రెసువారుల సమావేశమందు వెంకటరావుగారు కాంగ్రెసు విధికృత్యాల నిర్వాహమును గూర్చి ముచ్చటించారు.

ఒంగోలు, అక్టోబరు 9: అఖిలభారత కాంగ్రెసుసంఘ సభ్యుడు శ్రీ ఎన్. జి. రంగాగారు యీ తాలూకాలో గ్రామ సంచారం చేస్తూ కాంగ్రెసు ప్రచార ప్రబోధము కావిస్తున్నారు.

ఉప్పగుంటూరు

నిన్న ఉప్పగుం రంగాగారు ఒంగోలు నుంచి ఇక్కడకు రాగా 16 ఎడ్ల జతల బండిపై మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం పల్లెల రత్నయ్యగారి అగ్రక్షతన జరిగిన సభలో గ్రామనిర్మాణమును గురించి ఉపన్యసించారు. సుంకపల్లి ఆదినారాయణగారు శ్రీ కడియాల యానాదయ్యగారి మరణసంవర్ధమును ముచ్చటించిన మీదట రంగాగారు యీ విషయమై దర్యాప్తు జరుగవలెననియు యిలాటి కృత్యము లికముందు జరగకుండా గట్టిచేర్పాటు చేయుటలనియు చెప్పారు. యానాదయ్యగారి మరణవృత్తాంతము గాంధీగారికి సంపిన దానినకలును ఆదినారాయణగారు రంగాగారికి ఇచ్చారు. (4 వ పేజీలో)

మారెళ్ళవారిపాలెం

పుల్లెల రత్నయ్యగారి అగ్రక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీ రంగాగారు స్వాతంత్ర్య విషయాలను గూర్చి ఉపన్యసిస్తూ బిరాయితీ హక్కులనగురించి మాట్లాడారు.

కొలచినకోట

రాత్రికి రంగాగారు పరివారంతో కొలచనకోట దేశోద్ధారక గ్రంథాలయము వద్ద బాచిన సుబ్బరావుగారి అగ్రక్షతన జరిగిన సభలో గ్రామనిర్మాణమును గురించి ఉపన్యసించారు. సుంకపల్లి ఆదినారాయణగారు శ్రీ కడియాల యానాదయ్యగారి మరణసంవర్ధమును ముచ్చటించిన మీదట రంగాగారు యీ విషయమై దర్యాప్తు జరుగవలెననియు యిలాటి కృత్యము లికముందు జరగకుండా గట్టిచేర్పాటు చేయుటలనియు చెప్పారు. యానాదయ్యగారి మరణవృత్తాంతము గాంధీగారికి సంపిన దానినకలును ఆదినారాయణగారు రంగాగారికి ఇచ్చారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Tambu Chetty Street, G. T. Madras.